

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 33

సహర్
ఉ॥ 05 : 05

# మైనర్ బాలికపై మైనర్ బాలుడి అత్యాచారం

- గర్భం దాల్చిన పదో తరగతి విద్యార్థిని

2లో...

కొత్తగూడెం, మార్చి 20 – ప్రభాతవార్త:
జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న సుజాతనగర్ మండల కేంద్రంలో పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికపై అదే పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థి అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే సదరు మైనర్ బాలిక గర్భం దాల్చింది. ఈ నెల 18వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. అయితే పరీక్ష

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 21, మార్చి 2024 16 పేజీలు



# మెటల్ దందాలో.. శ్రీ'కారం

## "శ్రీ"కారం ఆధ్వర్యంలో సిండికేట్

- సహజ వనరులను దోచేస్తున్న ఆ ఐదుగురు
- మెఘా పేరుతో భారీ దోపిడి
- కేటుగాళ్ల జేబు పుల్లు - ప్రభుత్వ ఖజానాకు చిల్లు
- కర్తవ్యం మరిచిన మైనింగ్, టిఎస్‌డిఎంసి శాఖలు
- సిండికేట్ చేతిలో అధికారులు కీలుబొమ్మలు
- సిండికేట్‌కు సలాం కొడుతున్న రవాణాశాఖ అధికారులు
- తక్షణమే కలెక్టర్ దృష్టి కేంద్రికరించాలంటున్న ప్రజాసంఘాలు

వివరాలు 2లో..

భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి:
భద్రాది కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం నుండి సీతమ్మసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ పనులు ప్రారంభించి ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతి ఎకరాకు సాగు నీటిని అందించాలని ఉద్దేశ్యంతో వేలాది కోట్లతో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీతా రామప్రాజెక్టు అనేక అవినీతి ఆరో పణలను ఎదుర్కొంటుంది.ప్రాజెక్టు నిర్మాణంలో అవసరమయ్యే ముడి సరుకుల సరఫరాపై కన్నేసిన ఐదు గురు సభ్యులతో కూడిన "శ్రీ"కారం సిండికేట్ తన పాచికులను పాలించటం మొదలుపెట్టి విజయం సాధించిందని చెప్పవచ్చు.వీరు అక్రమ దందాలలో భాగమైన మెటల్ దందా మూడు పువ్వులు,ఆరు కాయిలుగా ప్రాజెక్టు పనులు నిలిచిపోయిన నేటికి కొనసాగుతూనే ఉన్నది.

సీతారామప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భాగంగా చేపట్టిన తవ్వకాల్లో అశ్వాపురం మండలం సీతారామపురం గ్రామ పంచాయితి గొల్లగూడెం, మొండికుంట ప్రాంతాల వద్ద 20నుంచి 30అడుగుల ప్రాంతంలో నల్లరాయి తగలడంతో అట్టిరాయిని తొలగించి కాలువ ఒడ్డుకు చేర్చడం జరిగింది.ఇట్టి రాయిపై కన్నేసిన సిండికేట్ సీతారామ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో కుమ్మకై ఎంతో క్వాలిటి కలిగిన రాయి ఇక్కడ లభించిందని ఇట్టి రాయిని



# జిల్లాలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలి

- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 20 - ప్రభాతవార్త:
తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుం డా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ సెక్రటరీలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో తాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్షించారు. జలాశయాల్లో నీటి లభ్యత తగ్గుతున్నందున రాబోయే రోజుల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు.

16 లో..



16 లో..

# ఎన్నికల్లో ప్రలోభాలను నియంత్రించడానికి పటిష్ట చర్యలు

సమీక్ష సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం.. వట్టి బూటకం

హిందూ మతోన్మాదాన్ని నిరంకుశత్వానికి వ్యతిరేకంగా..
ప్రజలు చైతన్యవంతులు కావాలి : భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్



2 లో..

ఖమ్మం, ప్రభాతవార్త ప్రతినిధి:

# మెటల్ దందాలో "శ్రీ"కారం







(మొదటి పేజీ తరువాయి..)

ల్యాబ్‌ల్లో పరీక్షలు నిర్వహించగా ప్రభుత్వ నిర్మాణ పనులకు వాడుటకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలియజేశారని గత కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తీసుకెళ్లారు. దీనిపై ఆనాటి కలెక్టర్ స్పందిస్తూ సీతారామప్రాజెక్టు నిర్మాణానికి లక్షల క్యూబిక్ మీటర్ల మెటల్ అవసరం ఉంటాది కాబట్టి ఇట్టి మెటలను క్రషర్‌గా మార్చి వాడుకొనుటకు మౌఖిక అదేశాలు ఇవ్వటం జరిగింది. ఇట్టి ఆదేశాలను లైసెన్సుగా ప్రచారం చేసుకుంటూ సిండికేట్ తమ అక్రమ మెటల్‌దందాకు తెరలేపింది. గత ప్రభుత్వ హాయంలోనే ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకుంటూ అధికారులకు ఆమ్యామాలు ముట్టజెబుతూ రూ. 20కోట్లపైనే లావాదేవిలు నిర్వహించినట్లు సమాచారం. కాని ప్రభుతా ్వనికి మాత్రం ఒక్క పైసా ఎటువంటి ట్యాక్సులు చెల్లించిన దాఖలాలు లేవంటే అతిశయోక్తి కాదు.

**మెఘా పేరుతో భారీ దోపిడి–**

సీతారామప్రాజెక్టు నిర్మాణ అనుమతులు దక్కించుకున్న మెఘా ఇంజనీరింగ్ సంస్థకు అవసరమైన లక్షల క్యూబిక్ మీటర్ల మెటల్‌ను సరఫరా చేస్తామని క్రషర్ మిల్లు ఏర్పాటు చేసిన సిండికేట్‌రాయులు పగలు మెఘా సంస్థకు మెటల్ సరఫరా చేస్తూ రాత్రి సమయంలో రోడ్డు నిర్మాణాలకు అవసరమైన 40ఎంఎం, 20ఎంఎం, 12ఎంఎం వంటి సైజులలో వేలాది క్యూబిక్ మీటర్ల మెటల్‌ను అక్రమంగా తరలిస్తూ అక్రమదనార్జనకు తెరలేపారు. సమాజంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నట్లుగా ప్రచారం చేసుకొని శ్రీకారం సిండికేట్‌లో 5గురు సభ్యులు సహజవనరులను వాడుకోవడంలో సుప్రసిద్దస్థులు. వీరు దృష్టిలో పడిన ఎటువంటి ఇల్లిగల్ వ్యాపారమైనా తమ ఆదీనంలోకి తెచ్చుకొని జిరో వ్యాపారానికి శ్రీకారం చుట్టడంలో సిద్దహస్తులు. అశ్వాపురం మండలం సీతారామపురం వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన క్రషర్‌పాయింట్‌లో అత్యాధునిక మిషనరీలను ఏర్పాటు చేసి ఎటువంటి నాణ్యత లేని రాయిని తమకు అవసరమైన సైజులలో మారుస్తూ యధేచ్ఛగా ప్రైవేట్ వ్యక్తులకు, ప్రభుత్వ అభివృద్ధి పనులకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత సీతారామప్రాజెక్టు పనులు నిలిచిపోవడంతో కొత్తతరం దందాకు తెరలేపారు.

**కేటుగాళ్ల జేబు ఫుల్ – ప్రభుత్వ ఖజానాకు చిల్లు–**

అశ్వాపురం మండలం, సీతారామపురం అక్రమ మెటల్ క్వారీ నుండి లక్షలాది క్యూబిక్ మీటర్ల మెటల్ భారీ వాహనాలలో ఆంధ్రాకు తరలిపోతుంది. మైనింగ్ నిబంధనలు ప్రకారం ఇసుకగాని, మెటల్ గాని ఒక చోట నుండి మరో చోటకు తరలించాలంటే టిఎస్‌డిఎంసి వారు జారీ చేయు వేబిల్ అనుమతులు పొంది ఉండాలి. అటు వేబిల్ పొందుటకు ప్రతి క్యూబిక్ మీటరుకు టిఎస్‌డిఎంసి సంస్థకు నగదు చెల్లించవలసి ఉంటుంది. అదే విధంగా క్వారీ నిర్వహణకు మైనింగ్ శాఖ నుండి అనుమతులు పొందాలి. ఇటువంటి ఏమి లేకుండా యధేచ్ఛగా ఇప్పటికి రూ. 20కోట్ల రూపాయల విలువ చేసే ఖనిజ సంపద ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్న మన జిల్లా మైనింగ్‌శాఖ, టిఎస్‌డిఎంసి వారు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజా సంఘాలు ఆరోపిస్తున ్నవి. ఈ ఇరువురు శాఖలు సిండికేట్ చేతిలో కీలుబొమ్మలుగా మారారని వారి అక్రమ దందాకు ఎదురెల్లి నిలిచే ధైర్యం వీరికి లేదని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఈ రెండు శాఖల మధ్య సమన్వయం లోపం ఏర్పడిందని, కర్తవ్య నిర్వహణలో ఈ శాఖలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**సిండికేట్ చేతిలో అధికారులు కీలుబొమ్మలు–**

కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండికోడుతున్న, దనార్జనే ధ్యేయంగా సహాజ వనరులను అక్రమంగా తరలించుకుపోతున్న అడ్డుకోవాల్సిన రెవిన్యూ, పోలీస్ వంటి శాఖలు సిండికేట్‌రాయుళ్ల చేతులో కీలుబొమ్మగా మారారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా రాజకీయ నాయకులు సైతం వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో చందాలు వసూలు తీసుకొని వారి అవినీతికి తోడుగా నిలుస్తున్నారని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. అక్రమంగా రాత్రి సమయంలో తెలంగాణ నుండి ఆంధ్రాకు తరలిపోతున్న ఖనిజ సంపదపై ప్రశ్నించిన వారిపై ఈ సిండికేట్ రాయుళ్లు సామదానదండోపాయలు ఉపయోగించి వారి దారికి తెచ్చుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**సలాం కొడుతున్న రవాణాశాఖ అధికారులు–**

సిండికేట్ కేటుగాళ్ల అక్రమ దందాను బయటకు పొక్కకుండా గోప్యంగా నిర్వహించడానికి అవసరమైన వాహనాలు సైతం ఒకే వ్యక్తి వద్ద నుండి కిరాయిలకు తీసుకొని నడిపిస్తున్నారనేది వాస్తవం. సిండికేట్ వ్యాపారం కోసం పినపాక నియోజకవర్గానికి చెందిన ఒక వ్యక్తి సుమారు 40భారీ వాహనాలతో పాటు, ప్లొకెన్లు, డోజర్లు వంటివి అన్ని ఏర్పాటు చేసుకొని వీరి అక్రమ వ్యాపారంలో గోప్యతలు పాటిస్తూ సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇతని వద్ద ఉన్న భారీ వాహనాల(16చక్రాల)లో 60 నుండి 70టన్నుల మెటల్‌ను లోడ్ చేసుకొని ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా యధేచ్ఛగా భద్రాచలం రవాణాశాఖ కార్యాలయం మీదుగా ఆంధ్రా ప్రాంతమైన నెల్లిపాక నుండి చింతూరు వరకు నిర్మిస్తున్న నేషనల్ హైవే రోడ్డు పనులకు తరలివెళ్తున్న అటువైపు కన్నెత్తి చూడని రవాణాశాఖ అధికారులు సిండికేట్ వాళ్లకు సలాం కోడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**తక్షణమే కలెక్టర్ దృష్టి కేంద్రికరించాలంటున్న ప్రజాసంఘాలు–**

ప్రభుత్వ ఖజానాకు చిల్లు పెడుతూ కోట్లాది రూపాయలు ఖనిజ సంపదను అక్రమ మార్గంలో తరలిస్తున్న ఉదంతంపై జిల్లా కలెక్టర్ తక్షణమే దృష్టి కేంద్రికరించాలని, ఇట్టి అక్రమ దందాపై క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, ఇట్టి అక్రమ వ్యాపారానికి సహకరిస్తున్న అధికారులపై విచారణ జరపాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

## పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వట్టి బూటకం..

**ఖమ్మం ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజాస్వామ్య ముసుగులో దగాకోరు పార్లమెంట్ ఎన్నికలను 18వ సారి జరుపుకోవడానికి హిందుత్వ పాసిస్టు ప్రమాదం నుండి దేశాన్ని, దేశ ప్రజలను కాపాడండి.. భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పునరోద్ధరించండి, ప్రజల విప్లవ రాజ్యాధికారాన్ని స్థాపించండి అంటూ పార్లమెంట్ ఎన్నికలను ప్రజలు బహిష్కరించాలంటూ భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ బుధవారం పత్రికలకు (మీడియాకు) పంపిన సుధీర్ఘ లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖ పూర్తి వివరాల్లోకి వెళ్తే రేపు జరగబోయే 18వ లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను 2024 ఏప్రిల్ నుండి జూన్ వరకు జరగనున్నాయన్నారు. అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రాలలోను తమ గెలుపు కోసం అధికార పార్టీలతో సహా, ప్రతిపక్ష పార్టీలన్ని ప్రజలను మళ్లీ మళ్లీ మోసగించడానికి వారి ప్రణాళికలు సిద్దం చేసుకున్నాయని, 2023 నవంబర్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో పాలక పార్టీలన్ని, ఓట్లకోసం వేల కోట్ల డబ్బును, మద్యంను పంచిపెట్టిన తాజా పరిస్థితులు ప్రజలందరికి తెలిసిందేనని, అదే తరహాలో రేపు జరగబోయే లోకసభ ఎన్నికల్లో అధికారం చేపట్టడానికి ధనబలం, కండబలం, కుల, మధ్యం, మత, రాజకీయాలతో నాయకులు సిద్దమయ్యారని, దళారి నిరంకుశ, పెట్టుబడి దారి భూస్వామ్య పాలక వర్గాల ముఠాలు, కులతత్వ, మతతత్వ ప్రాంతీయ రాజకీయాలతో పార్లమెంట్ వ్యవస్థను భ్రష్టుపట్టించారని, మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. పార్లమెంట్ అసెంబ్లీలు నామమాత్రమేనని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనేది వట్టి బూటకం అని, విదేశీ, స్వదేశీ కార్పోరేట్లకు, ప్రజాస్వామ్యవాదులకు సేవకులుగా పనిచేయడానికి పాలకవర్గాల ముఠాలు అధికారం కోసం బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఏ, కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటములు పోటీ పడుతున్నాయే తప్ప... ప్రజల ప్రయోజనాల కోసం ఎంతమాత్రం కాదని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న బిజెపి 2019లో జరిగిన 17వ లోక్‌సభ ఎన్నికల ముందు కుట్రపూరితంగా పుల్వామా దాడిని సృష్టించి, హిందూ మతొన్మాద, జాతీయోన్మాదాన్ని, యుద్ధోన్మాదాన్ని, రెచ్చగొట్టి ప్రజల ఓట్లను దండుకున్నదని, ఆర్ఎస్ఎస్, బిజెపిలు ఈసారి మరిన్ని కుట్ర పూరిత పన్నాగాలు పన్నుతున్నారని జగన్ తన లేఖలో ఆరోపించారు. 10ఏండ్ల మోది పరిపాలనలో మధ్యయుగాలనాటి ఫ్యూడల్ నిరంకుత్వంలోని పాసిజాన్ని దేశాన్ని సంక్షోభంలోకి నెట్టారని, ప్రజాస్వామ్యవాదుల, భూస్వామ వర్గాల, దేశ, విదేశీ కార్పోరేట్ల ప్రయోజనాల కోసం, మోది పాలన సాగుతున్నదని జగన్ తన లేఖలో తీవ్రంగా ఆరోపించారు. మన దేశ సంపద, గనులు, అడువులు, భూములు, వ్యవసాయ ం, విద్య, వైద్యం, విమానశ్రయాలు, ఓడరేవులతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను సరుకులుగా కారుచౌకగా అమ్మేస్తున్నారని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు మూతపడడం వలన లక్షలాది మంది శ్రామికులు ఉపాధి కోల్పోయారని, విఆర్ఎస్ పేరుతో 27లక్షల ఉద్యోగాలు తొలగించారని జగన్ తన లేఖలో దుయ్యబట్టారు. పేదరికం దేశంలో 70శాతానికి, నిరుద్యోగం కోట్లలో పెరిగిపోయిందని, పౌష్టికాహారం దొరకని, కొనుగోలు శక్తిలేని 70 శాతం మంది పేదలు దారిద్రరేఖకు దిగువన జీవిస్తున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. మళ్లీ ఒకసారి దేశ ప్రజలను నమ్మించి మోసగించడానికి మోది మాత్రం వికసిత్ సంకల్పయాత్ర ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించినట్లుగా ప్రచారం చేస్తున్నారని మోది అబద్దాలను, ఊకదన్నుడు ఉపన్యాసాలను ప్రజలు నమ్మరని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. రేపు జగరబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని ఓడించి, అధికారాన్ని చేపట్టే లక్ష్యంతో ఇండియా కూటమి ఏర్పడిందని, మొట్టమొదట దేశంలో ప్రపంచీకరణకు పునాదులు వేసిన కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రజలను దగచేయడానికి అధికారం కోసం ఆరాటపడుతుందని, ఇండియా కూటమి అనేక రకాలుగా కలగూర గంపలో ఉన్న వైరుద్యాల వలన ఇంక ఐక్యం కాలేకపోతున్నారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. బిజెపిని ఓడించడానికి హిందూ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యాన్ని అడ్డుకునే పథకం ఇండియా కూటమికి లేదని, ప్రజాస్వామ్య వాదులకు, కార్పోరేట్లకు, పాదసేవ చేయడానికి, ప్రపంచ పోటీ మార్కెట్‌లో దేశాన్ని అమ్మివేయడానికి 5ఏళ్ల అధికారం కోసం పాలక ముఠాల మధ్య కొట్టాడుకోవడం తప్ప వీరి వలను భారత ప్రజలకు ఒరిగింది లేదని, పార్లమెంట్ పార్టీలన్ని నిజమైన ప్రజాస్వామ్యానికి స్వాలంభనకు, సార్వభౌమత్వానికి పూర్తి వ్యతిరేకమైనవని, పీడిత ప్రజలపై దుర్మార్గపు పాలన కొనసాగించడంలో ఈపార్టీల మధ్య పెద్ద తేడా ఏమి ఉండబోదని మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ తన సుదీర్ఘ లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ సమయంలో దేశ ప్రజలకు ప్రత్యామ్నాయంగా రాజ్యాధికారం కావాలని, ప్రజల రాజ్యాధికరాన్ని సాధించుకోవడానికి నూతన ప్రజాస్వామిక విప్లవంలో ప్రజలందరు భాగస్వాములు కావాలని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో ప్రజలకు పిలుపునిచ్చారు.

## మైనర్ బాలికపై మైనర్ బాలుడి అత్యాచారం

(మొదటి పేజీ తరువాయి..)

రాసేందుకు వెళ్లిన సదరు బాలిక పరీక్షా కేంద్రంలో కళ్లు తిరిగి పడిపోవడంతో వెంటనే ఆస్పత్రిని తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించగా బాలిక గర్భవతి అని తేలింది. ఈ విషయం విన్న తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయులు అవాక్కయ్యారు. అయితే సదరు బాలికను ప్రశ్నించగా తనతో పాటు చదువుకునే మైనర్ బాలుడే ఇందుకు కారణమని చెప్పింది. అయితే సుజాతనగర్ పోలీసులు సదరు బాలుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై ఐసీడీఎస్ అధికారులు విచారణ చేస్తున్నారు.

**పూర్తి విచారణ జరుగుతోంది : సుజాతనగర్ ఎస్సై జుబేదా**

ఈ విషయమై బాలిక తల్లిదండ్రులు సదరు విద్యార్థిపై ఫిర్యాదు చేశారు. పూర్తి విచారణ జరుగుతోంది. ఎఫ్ఐఆర్ నమోదు చేస్తాం.

## అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా..

**-ఇరవై మందికి గాయాలు**

**-ఒకరి పరిస్థితి విషమం**

**చర్ల ప్రభాతవార్త:**

చర్ల మండలంఓలని దోసిళ్ల పల్లి గ్రామ శివారులో వలస కూలీల ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఇరవై మంది కూలీలకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఛత్తీస్‌ఘఢ్‌లోని చింతల్ నార్‌లోని కొత్తగూడా గ్రామానికి చెందిన వీరు. పనుల కోసం చర్ల మండలానికి వచ్చి రైతుల దగ్గర మిర్చి కోతలు కోసారు. తునికాకు సీజన్ ప్రారంబం అవ్వడంతో ఇంటకి బయలు దేరారు. ఈ క్రమంలో దోసిళ్లపల్లి దగ్గర ట్రాక్టర్ అదుపు తప్పింది. దీంతో ఇరవై మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఒకరి తీవ్రమైన దెబ్బలు తలగడంతో పరిస్థితి విషమయంగా మారింది. గాయాలపాలైన వ్యక్తి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. ట్రాక్టర్ కెపాసిటీకి మించి జనాలను ఎక్కించడం వలనే ఈ ప్రమాదం జరిగింది.

# ఆర్‌టిసి బస్ నుంచి రోడ్డు మీద పడి మహిళకు తీవ్ర గాయాలు

*నేలకొండపల్లి, మార్చి 20 (ప్రభాతవార్త):* నేలకొండపల్లి గ్రామం నందు బుధవారం కట్టలమ్మ చెరువు మూలమలుపు వద్ద ఆర్‌టిసి బస్సులో నుంచి కందరబోయిన రమాదేవి అనే మహిళ హటాత్తుగా రోడ్డు మీద పడి తీవ్రంగా గాయపడింది. నేలకొండపల్లి గ్రామంకు చెందిన కందరబోయిన రమాదేవి ఉదయం 10.30 గంటల సమయంలో కోదాడ నుంచి ఖమ్మం వెళ్ళే ఆర్‌టిసి బస్సు (ఏపి 20జెడ్ 0084) లో నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ వద్ద బస్సు ఎక్కి ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెప్పారు. మహిళలకు బస్సు టికెట్ లేకుండా ఉచిత ప్రయాణం



కావడంతో అధిక సంఖ్యలో మహిళలు బస్సులో ఎక్కి ప్రయాణిస్తున్నట్లు వారు చెప్పారు. స్థానిక కట్టలమ్మ చెరువు మూలమలుపు వద్దకు బస్సు రాగా బస్సు లోపల తీవ్ర తొక్కిసలాట జరగడం వలన బస్సు ఫుట్ డోర్ వద్ద ఉన్న కందరబోయిన రమాదేవి అనే మహిళ హటాత్తుగా రోడ్డు మీద పడటంతో తలకు, ముఖం పైన బలమైన గాయాలు తగిలి సొమ్మసిల్లి పోయింది. తీవ్రంగా గాయపడిన సదరు మహిళను అదే బస్సులో స్థానిక ప్రభుత్వ హస్పిటల్‌కు వైద్యం నిమిత్తం స్థానికులు తరలించారు. గాయపడిన కందరబోయిన రమాదేవికి హస్పిటల్ వైద్యులు వైద్య చికిత్సలు అందచేసారు.

# అనాసాగరంలో తాగునీటి ఎద్దడిని నివారించండి

## -అనాసాగరం గ్రామ సిపిఎం నేతలు డిమాండ్



*నేలకొండపల్లి, మార్చి 20 (ప్రభాతవార్త):* అనాసాగరం గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొన్నదని, దీని వలన గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనాసాగరం గ్రామ సిపిఎం కమిటి నాయకులు వెల్లడించారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేసారు. ఈ మేరకు బుధవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపివో శివకు అనాసాగరం గ్రామ సిపిఎం నాయకులు బృందం వినతిపత్రం సమర్పించారు. గతంలో గ్రామంలో మంచినీటిని అందించిన బోర్‌వెల్స్ గ్రౌండ్ వాటర్ తగ్గినందున పని చేయటం లేదని వారు చెప్పారు. నీళ్ళు ఉన్న బోర్‌వెల్స్, సదాశివపురం రోడ్డులోని బోర్‌వెల్, స్కూల్ దగ్గర ఉన్న బోర్‌వెల్‌లకు ప్రెస్సింగ్ చేసి మోటార్లు బిగించి గ్రామంలో తాగునీటి ఎద్దడిని నివారించాలని వారు చెప్పారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అనాసాగరం గ్రామ సిపిఎం నాయకులు ఎన్.మధుసూదనరావు, వై.తిరుపతిరావు, గుడవర్తి నాగేశ్వరరావు, పి.వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటల పుట్టినరోజు వేడుకలు



*నేలకొండపల్లి, మార్చి 20 (ప్రభాతవార్త):* బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజిగిరి బిజెపి పార్లమెంట్ స్థానం అభ్యర్థి ఈటెల రాజేందర్ జన్మదినోత్సవంను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి లోని మండల బిజెపి పార్టీ కార్యాలయం నందు బిజెపి మండల కమిటి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్‌డేకేక్‌ను కట్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు కోటి హనుమంతరావు, మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, మండల మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజెపి నాయకులు బాజా రామకృష్ణ, తోగాటి నాగాచారీ, కందరబోయిన గోపి, రమావత్ దేవల, బొమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

*ఆత్మకూర్(ఎస్),20మార్చి,(ప్రభాతవార్త):* శాంతియుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డిఎస్పీ రవి అన్నారు. బుధవారం సమస్యాత్మక గ్రామాలైన ఆత్మకూరు(ఎస్), గట్టికల్,నెమ్మికల్ గ్రామాలలో పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు.అనంతరం ఎన్నికల నియమావళిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేవిదంగా సహకరించాలన్నారు.వాట్సప్,ఫేస్‌బుక్ గ్రూప్ అడ్మిన్‌లు జాగ్రత్తగా ఉండాలన్నారు. అభ్యంతరకర,అశ్లీలమైన,ఇతరుల మనోభావాలను కించపరిచేవిదంగా పోస్టులు చేసిన సభ్యుడితోపాటు గ్రూప్ అడ్మిన్‌పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కామేపల్లి, మార్చి 20 (ప్రభాతవార్త) :* కామేపల్లి మండలం కొత్తలింగాల ఉపకేంద్రం పరిధిలోని 11 కేవీ గోవింద్రాల ఫీడర్ లోని గోవింద్రాల గ్రామంలో గురువారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు బుధవారం తెలిపారు.ఈ విషయాన్ని గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ కు సహకరించాలని కోరారు.చెట్ల కొమ్మలు తొలగింపు కార్యక్రమం, లైన్ల మరమ్మత్తులు ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

## కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా యువత తిరుగుబాటుకు సిద్ధం కావాలి

### పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మినారాయణ

*కామేపల్లి, మార్చి 20 (ప్రభాతవార్త):*



భగత్ సింగ్ స్పూర్తితో హిందూ మతోన్మాదానికి, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా యువత తిరుగుబాటుకు సిద్ధం కావాలని పీవైఎల్ రాష్ట్ర కార్య దర్శి కోలా లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు.బుధవారం కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో భగత్ సింగ్ వర్ధంతి సభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న హిందూ మతోన్మాద పాసిస్టు విధానాలకు కార్పొరేటీకరణను వ్యతిరేకంగా పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోలా దర్గయ్య,కోటి, పాప,నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కార్మికవర్గ పక్షపాతి గంగాధర్‌రావు



*పెనుబల్లి రూరల్, మార్చి 20, ప్రభాతవార్త*
కార్మికవర్గ పక్షపాతి చలమాల గంగాధర్‌రావు అని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి అన్నారు. నిస్వార్ధ రాజకీయ నాయకుడు చలమాల గంగాధరరావు 13వ వర్ధంతి సందర్భంగా స్థానిక చలమాల గంగాధరరావు స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మాచర్ల భారతి మాట్లాడారు. నేటి కేంద్ర పాలకులు అనుసరిస్తున్న మతోన్మాత విధానాలను ఎండగట్టాలని, నేడు పెరుగుతున్న ధరలు, నిరుద్యోగ సమస్యల పైన పాలకులు అనుసరిస్తున్న విధానాలపైన అనేక పోరాటాలు చేసిన గంగాధర్‌రావుకి నిజమైన ఘన నివాళులర్పించడం అంటే అదేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, చలమాల నరసింహారావు, తడికమళ్ళ చిరంజీవి, మిట్టపల్లి నాగమణి, గుడిమెట్ల బాబు, భాషా, మంగమ్మ, సోమయ్య, నాగమణిలతో పాటు టైలర్స్, హమాలి, ఆటో రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## నిశ్చయ తాంబూల వేడుకకు హాజరైన ఎమ్మెల్యే రాగమయి



*కల్లూరు, మార్చి 20, ప్రభాతవార్త*
పట్టణ పరిధిలోని పుల్లయ్య బంజర్ రోడ్‌లో నివాసముంటున్న ఇజ్జగాని తిరుపతిరావు కుమార్తె ఇజ్జగాని శిరీష, సంతోష నిశ్చయ తాంబూలాల వేడుకలో బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హాజరై కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చందర్‌రావు, బాదం ప్రభాకర్, నరసింహారావు, యాకుబ్ అలీ, తురాబ్ అలీ, ఉస్మాన్, కాంతారావు, సుబ్బారావు, పసుపులేటి శ్రీనివాసరావు, యనమల రాము, నాగేష్, బొప్పన శ్రీనాథ్, దారా రంగలతో పాటు కల్లూరు మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధం

*కల్లూరు, మార్చి 20, ప్రభాతవార్త*



సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధంగా ఉన్నట్లు ఆర్డిఓ శ్రీనివాస్ తెలిపారు. తల్లాడ మండలంలో 45,706, కల్లూరు 53,620, పెనుబల్లి 43,133, సత్తుపల్లి 63,823, వేంసూరు 36,524 కాగా వీరిలో 1,24,774 మహిళలు, పురుషులు 1,18,010 ఓటర్లు నమోదైయున్నారు. థర్డ్ జెండర్లు 12 మంది నమోదైనట్లు ఆర్డిఓ తెలిపారు. అదే విధంగా 18 సంవత్సరాలు నిండి నమోదు కాని యువతీ యువకులు ఉన్నట్లైతే నమోదుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. మొత్తం ఓటర్లు 2,42,796 మంది సత్తుపల్లి నియోజకవర్గంలో నమోదై ఉన్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాను ఆయా తహశీల్దార్ల వద్ద సిద్ధంగా ఉంచినట్లు వివరించారు. నియోజకవర్గంలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని తెలిపారు.




## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి బుధవారం గుంటూరు వాస్తవ్యులు పి.నాగమారుతీ కుమారి రూ.1,11,911లను విరాళంగా సమర్పించారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబాకు సమర్పించారు. ఈ సందర్భంగా అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి శ్రీస్వామి ప్రసాదాన్ని అందజేశారు.

## పర్ణశాలలో వేలంపాటలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వివిధ వేలంపాటలను ఈ నెల 22వ తేదీన 10 గంటలకు పర్ణశాల గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పర్ణశాల గ్రామపంచాయతీ స్పెషల్ జీ.ముత్యాలరావు, కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్ణశాలలో వాహన పార్కింగ్ నిర్వహించుటకు వేలంపాట, అదేవిధంగా మరుగుదొడ్ల నిర్వహణ, గోదావరి నదిలో బోటు షికారు తదితర వేలంపాటలు 1.4.2024 నుంచి 31.03.2025 సంవత్సరం పాటు నిర్వహించుటకు ఈ వేలంపాటలు జరుగుతాయని, వేలంపాటలో ఎస్టీ కులస్తులు మాత్రమే పాల్గొనాలని గ్రామపంచాయతీలో ఎటువంటి బకాయిలు ఉండకూడదని, వేలంపాటలో పూర్తిహక్కులు గ్రామ పంచాయతీకు ఉంటాయని వారు తెలిపారు.

## పట్టణంలోని పలు కూడళ్లల్లో డ్రంక్ అండ్ డ్రైవ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలంలోని పలు కూడళ్ళ వద్ద బుధవారం సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ తన సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడిపే వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా వాహనదారులు పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాక పంచాయతీ గాంధీనగర్‌లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్‌లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సీఐ సత్యనారాయణ ఆదేశాల మేరకు ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న నలుగురికి అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ ఎస్సై రాజ్‌కుమార్, ఎస్సై ప్రవీణ్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది అదుపులోకి తీసుకుని బూర్గంపహాడ్ పోలీసులకు అప్పజెప్పారు. వారి వద్ద నుంచి తొమ్మిది వేల రూపాయల నగదు నాలుగు, సెల్‌ఫోన్‌లు, స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

### -రూ.15,500ల అందజేత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



10వ తరగతి వరకు తమతో కలిసి చదువుకుని అకాల మృతిచెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేసి అండగా నిలిచారు పలువురు స్నేహితులు. వివరాలలోకి వెళితే .. బూర్గంపహాడ్ మండలం మోరంపల్లిబంజరకు చెందిన యువకుడు బిల్లా రాంబాబు బూర్గంపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 -2004 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివాడు. రాంబాబు మృతిచెందాడన్న విషయం తెలుసుకుని వారి వంతు సహాయంగా రూ.15,500 అందజేశారు. బాల్యమిత్రులు, ఇతర మిత్రులు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం తగదు

### -బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే

వరంగల్ కార్పొరేషన్, మార్చి 20 ప్రభాతవార్త :

పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం తగదని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు. పన్ను వసూళ్ల పురోగతిపై ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షసమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. 2023-24ఆర్థిక సంవత్సరం లక్ష్యం రూ.97.66కోట్లు కాగా, ఇప్పటివరకు 60శాతంతో రూ.63.96కోట్ల పన్నుల సేకరణ జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆర్ఐల వారీగా వసూళ్ల పురోగతిని పరిశీలించిన కమిషనర్ వసూళ్లపై అసంతృప్తి వ్యక్తంచేశారు. కమిషనర్ మాట్లాడుతూ పన్ను వసూళ్లకు కేవలం పదిరోజులు మాత్రమే సమయం మిగిలి ఉందని, 95శాతం పన్ను వసూళ్ల లక్ష్యంగా ఆర్ఐలు, బిల్‌కలెక్టర్లు అంకితభావంతో నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితంగా చేరుకోవాల్సిందేనని లేనిచో కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి బిల్ కలెక్టర్ వద్ద ఉన్న వందమంది బకాయిదారుల వెంటపడి పన్నులు సేకరించాలని అన్నారు. ప్రభుత్వం కల్పించిన వడ్డీపై 90శాతం రాయితీపై ప్రజల్లో అవగాహన కల్పించి ముఖ్యంగా బకాయిదారుల నుంచి పన్నులు వసూలు చేయాలన్నారు. ఆదాయాల వారిగా కాకుండా అసెస్మెంట్ల వారిగా వసూళ్లు జరపాలని, బిల్ కలెక్టర్లు వారికి కేటాయించిన పరిధిలో ఉదయం వేళలో క్షేత్రస్థాయిలో గృహాలు, వాణిజ్యేతర పన్నువసూలు లక్ష్యంగా ఉదయం 11తరువాత కమర్షియల్ వసూలు, 3గంటల తరువాత బడా బకాయిదారులపైన దృష్టిసారించి పన్ను వసూళ్ల చేయాలని ఈసందర్భంగా కమిషనర్ అన్నారు. ప్రతీరోజు రెవెన్యూ అధికారి, ఇన్‌స్పెక్టర్లు పన్నుల ప్రగతిని నివేదించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డితోపాటు ఆర్ఓలు ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దుచేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 20 ప్రభాతవార్త :

కేయూలోని ఎస్‌డీఎల్‌సీఈ జాఫర్ నిజాం సెమినార్ హాల్‌లో ఎస్ఎఫ్ఐ కేయూ కమిటీ 51వ మహాసభను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ రీసెర్చ్ స్కాలర్ ఆర్ఎల్. మూర్తి మాట్లాడుతూ సైంటిఫిక్ టెంపర్ లేని ఎన్ఈపి-2020ని రద్దుచేయాలని విద్యాసంస్థల్లో మతాన్ని జొప్పించడాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని, బడా పెట్టుబడిదారి కంపెనీలకు జీతగాళ్లుగా తయారుచేసే విద్యావిధాన రద్దుకై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని అలాగే పూర్తిగా కేంద్ర విషకౌగిలిలోకి విద్యా వ్యవస్థను ఇముడుచుకునే విధంగా బీజేపీ తయారు చేసిందని ఆరోపించారు. ఎన్ఈపీని రద్దు చేసేంత వరకు విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం 17మందితో నూతన కేయూ ఎస్ఎఫ్ఐ కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి ప్రకటించారు. నూతనంగా ఎస్ఎఫ్ఐ కేయూ అధ్యక్షులుగా సాయికిరణ్, కార్యదర్శిగా స్టాలిన్, ఉపాధ్యక్షులుగా పరిమిల, అరుణ్, సహాయ కార్యదర్శిగా అనూష, జస్వంత్ ట్రెజరర్‌గా అభిరామ్ కమిటీ సభ్యులుగా వరుణ్‌తేజ్ సాయిప్రసన్న, సందీప్, తేజస్విని, సాయి తేజ పవన్‌లను ఎన్నుకున్నారు. అనంతరం మహాసభ నూతనంగా ఎన్నికైన కమిటీ తీర్మానాలను చేసింది. అనంతరం నూతన కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, కాంట్రాక్టు లెక్చరర్లు లోతు శ్రీధర్‌కుమార్, వివిధ డిపార్ట్మెంట్ల విద్యార్థులు, యూనివర్శిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బల్దియా అధికారుల వింత పోకడ

### -న్యాయం చేయాలంటూ బాధితుడి ఆందోళన

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



వరంగల్ వివేకనంద కాలనీ 100 ఫీట్ల రోడ్డులో, నాలుగు యేండ్ల కిందట బాధితుడు ఇంటి నెంబర్, బిల్డింగ్ పర్మిషన్ తీసుకొని ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నాడు. పది రోజుల క్రితం బల్దియా అధికారులు 15 రోజుల గడువు ఇస్తూ నోటీసులు పంపారు. దానికి బాధితుడు తన న్యాయవాది ద్వారా అప్పియల్ చేసుకున్నాడు. ఇంకా మూడు రోజులు గడువు ఉన్నా కూడా కావాలని ఓ అధికారి ఈ రోజు ఉదయం కూల్చి వేయాలని ప్రయత్నిస్తున్నట్లు బాధితుడు తెలిపారు. ఇరువైపుల జాగ పత్రాలు చూసి తనకు న్యాయం చేయాలని స్థానిక పోలీస్‌స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## వాణివిద్యానికేతన్ స్కూల్‌ను సీజ్ చేయాలి

### -వామపక్ష విద్యార్థి సంఘాలు

ప్రభాతవార్త-బాలసముద్రం:



ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న వాణివిద్యానికేతన్ స్కూల్‌ను సీజ్ చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు ఆర్‌జేడీ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లాదల్లా శరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యారా ప్రశాంత్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా కరీమాబాద్ ఎస్ఆర్ఎస్ తోట ప్రాంతంలోని వాణివిద్యానికేతన్‌లో నాలుగో తరగతి చదువుతున్న కీర్తన అనే విద్యార్థిని చితకబాదిన సంఘటనపై విచారణ జరిపి విద్యార్థినికి న్యాయం చేయవలసిందిగా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఆటస్థలం ఫైర్ సేఫ్టీ క్వాలిఫై టీచర్, ఒక బ్రాంచ్‌కి మాత్రమే పర్మిషన్ ఉంటే మరొక బ్రాంచ్ పేరుతో అడ్మిషన్ చేసుకుంటూ ప్రభుత్వాన్ని మరో పక్క తల్లిదండ్రులను మోసం చేస్తూ స్కూల్ నడిపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. వెంటనే చర్యలు తీసుకొని పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

పరకాల, మార్చి 20, ప్రభాతవార్త




ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండలంలోని నాగారం, లక్ష్మీపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపిడివో పెద్ది ఆంజనేయులు తహసీల్దార్లు, ఏ.వి. భాస్కర్, సీఐ రవిరాజ్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతులు కల్పించాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే ఎన్నికల నియమ నిబంధనల మేరకు ఎంతటివారైనా చర్యలు తప్పవని తెలిపారు. ఓటర్లకు అవసరమైన సదుపాయాలు ఉన్నయో లేదా అడిగి తెలుసుకున్నారు. వికలాంగ ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావడానికి వీలుగా అవసరమైన ర్యాంపు లేకపోతే ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పెద్దికృష్ణమూర్తి గౌడ్‌కు మద్దతుగా ధర్నా, రాస్తారోకో..





దేవరుప్పుల, మార్చి20 ప్రభాతవార్త : దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షునిగా ఉండి కార్యకర్తలకు అనుక్షణం అందుబాటులో ఉంటూ నిరంతరం మండలంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించిన పెద్దికృష్ణమూర్తి గౌడ్‌ను అకారణంగా పదవి నుంచి తొలగించి నీర్మాల గ్రామానికి చెందిన జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా ఉన్న నల్ల శ్రీరాములును దేవరుప్పుల మండల అధ్యక్షుడిగా నియమించినందుకు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దేవరుప్పుల మండలకేంద్రంలోని జనగామ- సూర్యాపేట రహదారి చౌరస్తాలో పెద్దఎత్తున కాంగ్రెస్‌పార్టీ నాయకులు బైఠాయించి రాస్తారోకో తో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మహిళలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, మండలంలోని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తక్షణమే పెద్దికృష్ణమూర్తి గౌడ్ పై తీసుకున్న అధ్యక్ష పదవి మార్పును వెంటనే విరమించుకోవాలని లేకుంటే మరో ఉద్యమానికి నాంది పలుకుతామని నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డికి పెద్దికృష్ణమూర్తి వర్గీయులు హెచ్చరించారు. ఈ విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న మండల ఎస్‌ఐ చెన్నకేశవులు, సిబ్బంది కాంగ్రెస్ కార్యకర్తలను నచ్చచెప్పి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## పౌష్టికాహారం తీసుకొని రక్తహీనత లోపాన్ని అధిగమించాలి



బచ్చన్నపేట, మార్చి20 ప్రభాతవార్త : అంగన్‌వాడీలలో వందశాతం పౌష్టికాహారం తీసుకొని పిల్లలు, గర్భిణీలు, బాలింతలు రక్తహీనత లోపాన్ని అధిగమించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మనోహర అన్నారు. బుధవారం మండలంలోని గోపాల్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మూడు సంవత్సరాల లోపు పిల్లల్లో బ్రెయిన్ పెరుగుదల శరీరక అభివృద్ధి ఎలా జరుగుతోందని అందుకు మన ఇంట్లో తల్లుల పాత్ర చిరుధాన్యాలు వాటి ప్రాము ఖ్యత వాటిలో ఉండే పోషక విలువల గురించి తెలిపారు. ఎండాకాలం కాబట్టి పిల్లల పౌష్టికాహారం మంచినీరు అంగన్‌వాడీ సెంటర్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు పి.లక్ష్మీ, సిహెచ్.భాగ్య, యాదలక్ష్మీ పాల్గొన్నారు.

### విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తును రూపొందించుకోవాలి

ములుగు, మార్చి 20, ప్రభాతవార్త : విద్యార్థులు కష్టపడి చదవి ఉత్తమ భవిష్యత్తును పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం అన్నారు. వెంకటాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పోలం రాధిక హాజరుకాగా విద్యార్థులు తాము ఎదుర్కొన్న అనుభవాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓదెల వేణు గోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున, సభ్యురాలు ముక్కెర గౌరి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యాగశాల ప్రవేశము తోరణ పతాక పూజ



చిల్పూర్, మార్చి20 ప్రభాతవార్త : చిల్పూర్ మండలకేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో బుధవారం యాగశాల ప్రవేశము, ద్వార తోరణ, పతాకపూజ, ధ్వజారోహణ, గరుడ ముద్ద, బేరి పూజ, దేవత ఆహ్వానము, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ పూజలో కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న, యాదవరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ సభ్యులు అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఆర్‌పీఎఫ్ ఫోర్స్‌తో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించిన పోలీసులు



పాలకుర్తి, మార్చి20 ప్రభాతవార్త : పాలకుర్తి మండలకేంద్రంలో రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని పోలీసువారు అన్నిరకాల చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగానే మండలకేంద్రంలో సీఆర్‌పీఎఫ్ ఫోర్స్, సర్కిల్ సిబ్బందితో ఫ్లాగ్‌మార్చ్ చేపట్టడం జరిగిందని వర్ధన్నపేట ఏసీపీ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నికలలో ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ఎన్నికలలో పాల్గొనాలన్నారు. ఎనినకలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని పాలకుర్తి పోలీసు వారి తరుపున కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సీఐ మహేందర్‌రెడ్డి, పాలకుర్తి, కొడకండ్ల ఎస్‌ఐలు సాయిప్రసన్నకుమార్, శ్రావణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

బచ్చన్నపేట, మార్చి20 ప్రభాతవార్త : మండలంలోని కొన్నె రహదారి ఎల్లమ్మ ఆలయం వద్ద ఆరు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను బచ్చన్నపేట పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రం నుంచి పట్టిపల్లికి అదే గ్రామానికిచెందిన గుగులోతు శంకర్ టాటాసుమో వాహనంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్నాడన్న సమాచారం మేరకు వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో ఆరు క్వింటాళ్లపీడీఎస్ బియ్యం బస్తాలు ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### వెంకటాపూర్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

వెంకటాపూర్, మార్చి 20, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవంతో పాటు ఫేర్‌వెల్ పార్టీని ఘనంగా జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఒక్క రోజు పాఠశాల నిర్వహణను ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా ఉడుత అన్వేష్, మండల విద్యాశాఖ అధికారిగా ముక్కెర హర్షవర్ధన్ ఉపాధ్యాయులుగా బూస అక్షిత, పందిరి వర్షిక్షశ్రీ, తోట సాహితి, పుట్టపాక పావణి, కొత్తూరు పవిత్ర, బోడ కావ్య, భయ్య శ్రావణి, మాద్దుల హనిశ్రీ, అబ్బరోవేని అఖిల, మిల్కూరి భరత్, బానోతు శంశాంత్, రామక్రిష్ణ రెడ్డి, ధనుష్ తదితరులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పోలం రాధిక, ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్, నూనె ప్రవీణ్, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున, ఐఈఆర్పీ గంగాధర్, సుకన్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు


## పెంబర్తి చెక్‌పోస్టువద్ద పోలీసుల విస్తృత తనిఖీలు





జనగామ టౌన్, మార్చి20 ప్రభాతవార్త : పార్లమెంట్ ఎన్నికల కోడ్ దృష్ట్యా జనగామ మండలం పెంబర్తి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఏసీపీ దామోదర్‌రెడ్డి సమక్షంలో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బుధవారం హైదరాబాద్-వరంగల్ హైవేపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టువద్ద వచ్చిపోయే వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా సరియైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో సీఐ రఘుపతిరెడ్డి, ఎస్‌ఐ, పోలీసుసిబ్బందితోపాటు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశ్రీ గడ్డం సమ్మయ్యను ఘనంగా సన్మానించిన మండల అధికారులు



దేవరుప్పుల, మార్చి20 ప్రభాతవార్త : దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన పద్మశ్రీ బిరుదుతో సత్కరించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా బుధవారం మొదటిసారిగా దేవరుప్పుల మండలకేంద్రానికి విచ్చేసిన సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్‌ఐ చెన్నకేశవులు, ఉపతహసీల్దార్ నవీన్‌కుమార్, ఆర్‌ఐలు ఆంధ్రయ్య, రాజు, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.

## నక్కవానిగూడెం మత్స్యశాఖ కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట, మార్చి20 ప్రభాతవార్త : మండలంలోని నక్కవానిగూడెం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని మంగళవారం సాయంత్రం ఎన్నుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల అధికారిగా సీనియర్ ఇన్స్‌స్పెక్టర్ కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ సిహెచ్.స్వర్ణలత వ్యవహరించారు. సంఘం కొత్త అధ్యక్షులుగా పంబాల సిద్దులు, ఉపాధ్యక్షులుగా గొడుగు మహేందర్, ప్రధాన కార్యదర్శిగా పంబాల మల్లేశం, డైరెక్టర్లుగా యాదగిరి, శ్రీధర్, ప్రవీణ్, నాగరాజు, ప్రశాంత్‌లను ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షులు సిద్దులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే నమ్మకంతో సంఘం బలోపేతానికి తనవంతు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో పంబాల రాములు, నరేష్, నవీన్, గొడుగు రాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ ఆలయాల అభివృద్ధికి 5లక్షల విరాళం

## -గోపాలపురం గ్రామవాసి ఎన్ఆర్ఐ సత్యనారాయణ

గార్ల, మార్చి20 ప్రభాతవార్త:



పుట్టిన గడ్డ గ్రామం, దేవాలయాల అభివృద్ధికి తనవంతుగా 5లక్షల రూపాయలు విరాళంగా అందించి ఖండాంతరాలు దాటిన, పుట్టిన ఊరు, జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరువరాదనే నానుడిని నిజంచేసి చూపిన మండల పరిధి గోపాలపురం గ్రామానికి చెందిన బత్తుల నరసయ్య, అనసూర్యమ్మ దంపతుల కుమారు బత్తుల సత్యనారాయణ. గోపాలపురం గ్రామంలో ఈనెల27న గ్రామంలో బొడ్రాయి పున:ప్రతిష్ట, ద్వజస్థంబం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని ఆంజనేయస్వామి, తిరుపతమ్మ తల్లి, మత్యాలమ్మ తల్లి ఆలయం చుట్టు ప్రహరీగోడ, ఆలయాల అభివృద్ధి, ద్వజసంభం ప్రతిష్ట,లకు 5లక్షల రూపాయలు విరాళంగా అందజేసినట్లు గ్రామఅభివృద్ధి కమిటి తెలిపారు. గతంలో కూడ పలుమార్లు గ్రామఅభివృద్ధికి సహకారం అందించి పుట్టిన ఊరుమీద మమకారం చాటుకున్నారు. గ్రామఅభివృద్ధికి విరాళాల సేకరణలో సహకరిస్తున్న మాజి ఎంపిటిసి తెల్లబోయిన వెంకటరమణ, ఎన్ఆర్ఐ బత్తుల సత్యనారాయణ, తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులుకు గ్రామకమిటి, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజిఎంపిటిసి తెల్లబోయిన వెంకటరమణ, కుర్రి హనుమంతరావు, మట్టపల్లి వీరభద్రం, మాజిఉపసర్పంచ్ బొజ్జ.ఉపేందర్, గుడిచుట్టు శంకర్, ఇమ్మడి గోవిందు, ఇమ్మడి శంకర్, గోళ్ళ గణేష్, జంగాల మహేష్, ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి, జడశ్రీను, గోళ్ళ వెంకన్న, చిర్రశ్రీను, ఎర్రబోయిన ఉపేందర్, గ్రామపెద్దలు, ప్రజలు, తదితరులున్నారు.

# సంకా బద్రినారాయణ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి

మహబూబాబాద్,మార్చి20,ప్రభాతవార్త



పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ తండ్రి సంకా సత్యనారాయణ ఇటీవల గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న ఎంపి మాలోతు కవిత బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎంపి వెంట పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మహబూబ్‌పాషా తదితరులు ఉన్నారు.

# ఎస్ఐని కలిసిన ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్



నెక్కొండ, మార్చి 20, ప్రభాతవార్త

నెక్కొండ మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు నూతనంగా వచ్చిన సబ్ఇన్‌స్పెక్టర్(ఎస్ఐ) మహేందర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు బి.వేణు, కోశాధికారి యం.వినోద్, గౌరవ సభ్యులు టి.వెంకటేశ్వర్లు, కే.రఘువీర్, కమిటీ సభ్యులు సతీష్, క్రాంతి, రాము, లింగ్, కిట్టు, మహేందర్, సురేష్ తదితరులు ఉన్నారు.



# కమ్యూనిస్టు నిబద్దత కలిగిన మహోన్నత వ్యక్తి బొల్లేపల్లి

కొత్తగూడెం, మార్చి 20 - ప్రభాతవార్త:



చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో పెరిగిన స్వాతంత్ర్య ఉద్యమ పటిమను అలవర్చుకొని అన్యాయాన్ని ప్రశ్నిస్తూ నూతన సమాజం కోసం పరితపించే వ్యక్తిత్వం గలవారు అతి కొదినద మందే ఉంటారని, అందులో ఒకరు బొల్లేపల్లి లక్ష్మీనారాయణ అని సీపీఎం నేత భూక్యా రమేష్ అన్నారు. ఆయన 70 ఏళ్లపాటు న్యాయవాద వృత్తిని ఎంతో గౌరవప్రధంగా నిర్వహించిన వకీల్ సాబ్ నఅఇ, ఆయన లేనిలోటు పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్ధించారు.

# సీఎంను కలిసిన బిక్కసాని



కొత్తగూడెం, మార్చి 20 - ప్రభాతవార్త:

నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనతికాలంలోనే కమ్మ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డిని కొత్తగూడెం కమ్మ సేవాసంఘం నేత బిక్కసాని నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాన్ని అందించి అభినందనలు తెలిపారు.

# ముచ్చర్ల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఏసీపీ తిరుపతి రెడ్డి



కామేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఖమ్మం రూరల్ ఏసీపీ బి.తిరుపతి రెడ్డి బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల కు సౌకర్యాలు కల్పించాలని, ప్రశాంతంగా ఎన్నికలు జరిపించాలని, ఏ గ్రామాల్లో ఘర్షణ వాతావరణం ఉంటుందో అట్టి గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఎన్నికల కోడ్‌ను పటిష్ఠంగా అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతి రెడ్డి, స్థానిక ఎస్సై పి.ప్రవీణ్ కుమార్,పోలీసు సిబ్బంది సీతారాములు, అంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో పుట్టుకతో వచ్చే వ్యాదులపై అవగాహన

కురవి,మార్చి20,ప్రభాతవార్త

పిల్లలు పుట్టుకతో ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని డాక్టర్ సుమతి అన్నారు. బుధవారం మండలంలోని కందికొండ గ్రామ సబ్‌సెంటర్ కేంద్రంలో ఏర్పాటు చిన్నపిల్లల్లో పుట్టుకతో వచ్చే వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలకు పుట్టుకతో గ్రహణమొర్రి, దృష్టిలోపం, వంకర కాళ్లు, డౌన్ సిండ్రోమ్, గుండెసంబందిత వ్యాదులు, వినికిడి లోపం, రెటినో పతి లాంటి లోపాల గురించి పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల్లో పుట్టుకతో లోపాలు వచ్చిన వారిని గుర్తించగా అందులో గుండె సంబందిత వ్యాది, గ్రహణమొర్రి, రెటినోపతి కేసులను గుర్తించి వారిని డిఈఐసికి రిఫర్‌చేసి ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం అందేవిధంగా కృషిచేస్తామన్నారు. లోపాలను గుర్తించడంలో ఎటువంటి ఆశ్రద్ధ వహించరాదన్నారు. అంగన్వాడి టీచర్లు, ఏఎన్ంలు, ఆశాలు గ్రామంలోని ప్రజలందరికి అవగాహన కల్పించాలని కోరారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# పోలీస్‌శాఖలో నిరుపయోగంగా ఉన్న వస్తువులకు వేలం

కొత్తగూడెం క్రైం, మార్చి 20 - ప్రభాతవార్త:

జిల్లా పోలీస్‌శాఖలోని వివిధ విభాగాల్లో ఉపయోగించి ప్రస్తుతం నిరుపయోగంగా మారిన వస్తువులను ఈ నెల 26వ తేదీ మంగళవారం నాడు ఉదయం10 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో వేలం ద్వారా విక్రయించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, ఐరన్ స్క్రాప్, కుట్టు మిషన్, పాత టైప్ మిషన్, ఇతర వస్తువులకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని, ఈ వేలంపాటలో పాల్గొనే వారు ఒరిజినల్ ఆధార్ కార్డుతో పాటు జిరాక్సు కాపీని తీసుకొని ఆర్ఐ అడ్మిన్ రవి (8712682143)ని సంప్రదించాలని కోరారు.

# స్వరాజ్ ట్రాక్టర్ షోరూం ఓపెనింగ్



చుంచుపల్లి, మార్చి 20 - ప్రభాతవార్త:

మండలంలోని విద్యానగర్ పంచాయతీ పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేసిన స్వరాజ్ ట్రాక్టర్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. షోరూం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఐఎన్‌టీయూసీ బ్రాంచి కమిటీ సభ్యులను పరిచయం చేసిన రజాక్



కొత్తగూడెం, మార్చి 20 - ప్రభాతవార్త:

ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్‌ప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ హెచ్‌వోడీ టి.శ్రీకాంత్‌తో ఐఎన్‌టీయూసీ బ్రాంచి కమిటీ పరిచయ కార్యక్రరమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్ హెచ్‌వోడీ, ఐఎన్‌టీయూసీ బ్రాంచి కమిటీ నాయకులను అభినందనలు తెలిపారు. ఏరియా వర్క్‌షాప్ ఉదోనయగులు పని స్థలాల్లో సేఫ్టీతో చేసే విధంగా కృషి చేయాలని, ఉద్యోగుల సంక్షేమంలో సహాయ సహకారాలు అందించాలని అన్నారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, కారఇ్మక సంక్షేమానికి పెద్దపీట వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, సంఘవీర ఐమన్స్, బోజ్జ వెంకటస్వామి, ఎండీ సత్తార్‌పాషా, సముద్రాల శ్రీనివాస్, జీవీఎల్ శ్రీనివాస్, బాబుద్దీన్, కిరణ్, శ్రీమన్నారాయణ, గోపాల్, గొగ్గెల శ్రీనివాస్, కొప్పుల కుమార్, టీఆర్ఎస్ రాజు, చంద్రశేఖర్, సమ్మయ్య, ఎండీ గౌస్, శ్రీహరి, టి.రమేష్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## కాశిందేవిపేటలో రామాలయానికి బిఆర్ఎస్ జిల్లా

### అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ రావు రూ.1 లక్ష విరాళం



**ములుగు, మార్చి 20, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామంలో రామాలయానికి బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు భూక్య అమర్ సింగ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు దేవాలయం కమిటీ సభ్యులకు రూ. 1 లక్ష విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రామాలయ కమిటీ ఆయనతో పాటు గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌కు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం దుగ్యాల సలేందర్ రావు, సంపత్ రావు, దేవేందర్ రావు, శ్రీనివాస్ రావుల తల్లి మరణించడంతో వారిని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి భర్త గండ్రకోట సుధీర్ యాదవ్, మాజీ ఎంపీపీ భూక్య మురళి, మాజీ సర్పంచ్ పాలెపు శ్రీనివాస్, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రామానుజన్ కుటుంబానికి ఆర్థిక సహాయం

### చేయూతనందించిన బిఆర్ఎస్ నాయకులు

### బిఆర్ఎస్ నాయకులు రూ.9500 లు అందజేత



**ములుగు, మార్చి 20, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నడిగోటి రామానుజన్ ఇటీవల గుండుపోటుతో మరణించాడు. బిఆర్ఎస్ పార్టీ తరఫున ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు రూ. 9500 లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర రజిత సమ్మయ్య, పిన్నింటి రవీందర్ రెడ్డి, కంది యాదవ రెడ్డి, లింగాల రమణారెడ్డి, మునిగంటి నరేంద్రాచారి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దూదిపాల చంద్రారెడ్డి, నీలపురి రమేష్, తడుక రాజు, బుక్క రాజు శ్రీనివాస్, మారపల్లి కమలాకర్, ఎండీ. అల్లిమియా, బుర్ర బిక్షపతి, పల్లకొండ భాస్కర్, బుర్ర రాజు, వడ్నాల మంజుష్, కొలిపాక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కార్యదర్శిగా బిక్షపతి గౌడ్





**ములుగు, మార్చి 20, ప్రభాతవార్త :**
ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు చంద్రగిరి బిక్షపతి గౌడ్‌ను మండల కార్యదర్శిగా ఇటీవల జరిగిన మండల కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ములుగు మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన గుండెబోయిన శ్రీహరి గౌడ్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది.

## వైభవంగా అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



**ములకలపల్లి, మార్చి 20 ప్రభాతవార్త :**
మండలకేంద్రమైన ములకలపల్లిలో కొలువైన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ 22వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పాలాభిషేకం, పంచామృతాభిషేకం, తమలపాకులతో పూజ నిర్వహించి స్వామివారిని పట్టువస్త్రాలతో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కొత్తగూడెంకు చెందిన మూలగుండ్ల జగన్నాధం, శకుంతల దంపతులు పూజలో పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ పూజారి ముకుందుల సత్యనారాయణశాస్త్రి, సురేష్‌శర్మ,లు పూజలు నిర్వహించగా ఆలయకమిటీ అధ్యక్షుడు శెనగపాటి రవి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## తునికాకు ప్రూనింగ్ పనులు చేపట్టి టెండర్లు తక్షణమే పిలవాలి



**ములకలపల్లి, మార్చి 20 ప్రభాతవార్త :**
తునికాకు ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టి తక్షణమే టెండర్లు పిలవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ములకలపల్లిలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన మండల కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తునికాకు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ఇతర పేదలకు రెండవ పంటగా ఉంటుందని, ఇప్పటికే ప్రభుత్వం టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాల్సి ఉందని, తునికాకు సేకరణ సీజన్ సమీపిస్తున్నా అటవీశాఖ అధికారులు టెండర్ల విషయంలో జాప్యం చేస్తున్నారని, పక్క రాష్ట్రాల్లో టెండర్లు పూర్తయ్యాయని ఇప్పటికే ప్రభుత్వం తునికాకు ప్రూనింగ్ పనులు చేపట్టి తక్షణమే టెండర్లు పిలవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ వెంటనే ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, మాలోతు రావూజా, పూకంటి రవికుమార్, గొగ్గల ఆదినారాయణ, పొడియం వెంకటేశ్వరరావు, నిమ్మల మధు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తా

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు

### క్రీడాకారులకు గండ్రకోట ఫ్యామిలీ అండగా ఉంటుంది

### ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్

**ములుగు, మార్చి 20, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ నిర్వహించిన యువజన విద్యార్థులకు, క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ కిట్ లను బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు, హైదరాబాద్ క్రికెట్ కమిటీ సభ్యులు కాకులమర్రి లక్ష్మణ్ రావు చేతుల మీదుగా బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ యువతను క్రికెట్ రంగంలో ప్రోత్సహించేందుకు చేపట్టిన ఇంత మంచి కార్యక్రమానికి తన మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. క్రీడలు మనిషికి ఆరోగ్యాన్ని మానసికానందం ఇస్తుందని, ప్రతి ఒక్కరు ప్రతి రోజు ఏదో ఒక ఆటను కనీసం గంట సేపైనా ఆడాలని సూచించారు. క్రీడల్లో ఆసక్తి కనబరిచే వారికి, ప్రధానంగా క్రికెట్ లో మంచిగా రాణించే వారికి ఎల్ల వేళల తోడుగా ఉంటానని తెలిపారు. ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు, యువజనులకు క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తూ వారికి అండగా మా గండ్రకోట కుటుంబం అండగా ఉంటుందని అన్నారు. క్రికెట్‌లో ప్రతిభ ఉన్న వారిని ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తోడ్పాటునందిస్తామని ఆమె తెలిపారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## హమాలీలకు జీవనభృతి కల్పించాలి: కొత్వాల



**పాల్వంచ అర్బన్, మార్చి 20 - ప్రభాతవార్త:**
పాల్వంచలోని రిలయన్స్‌లో హమాలీలకు జీవనభృతి కలిపించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హమాలీల



సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ సెంటర్‌లోని రిలయన్స్ స్మార్ట్ ఎదురుగా ఆందోళన చేపట్టారు. ఆందోళనలో కొత్వాల పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజే రమేష్, ఎంవీ అప్పారావు, దొడ్డా రవికుమార్, సత్య, తులసీరాం, నిరంజన్, రాములు, వాణి, కాంతి, వర్తక సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దారా చిరంజీవి, వజ్జల రాము, ఉండేటి శాంతివర్ధన్, హమాలీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అనుబోస్‌లో ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన సదస్సు



**పాల్వంచ అర్బన్, మార్చి 20 - ప్రభాతవార్త:**
స్థానిక పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న ఈఈఈ, ఈసీఈ విద్యార్థులకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఇ-వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహనసదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి టాస్క్ రీసోర్స్ పర్సన్ పి.కరుణాకర్‌రెడ్డి విచ్చేశారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలు విస్మరించిన విద్యుత్ లేదా ఎలక్ట్రానిక్ పరికరాలను వివరించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఇ-వ్యర్థాలను అనధికారికంగా ప్రాసెస్ చేయడం వల్ల ప్రతికూల మానవ ఆరోగ్య ప్రభావాలు, పర్యావరణ కాలుష్యం ఏర్పడవచ్చని అన్నారు. కంప్యూటర్, సీపీయూ లాంటి ఎలక్ట్రానిక్ స్క్రాప్ భాగాలు, సీసం, కాడ్మియం, బెరిలియం లేదా బ్రోమినేటెడ్ ఫ్లేమ్ రిటార్డెంట్స్ లాంటి సంభవ్య పనికరమైన పదార్థాలను కలిగి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ టి.భరత్‌కృష్ణ, డీన్ అవని, ప్రిన్సిపాల్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వెంకన్న, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ క్రాంతి పాల్గొన్నారు.

# మధిర మునిసిపాలిటీలో అధ్వానంగా పారిశుధ్యం

**దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు**

**పట్టించుకోని మునిసిపల్ అధికారులు**

**కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించుకుంటున్న ప్రజలు**





**మధిరరూరల్, మార్చి 20, ప్రభాతవార్త:** మధిర మునిసిపాలిటీలోని పలు వార్డుల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా, అధ్వానంగా తయారైంది. మురుగుకాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే నాథుడే కరువయ్యారని వార్డుల ప్రజలు ఆరోపిస్తున్నారు. తమ వార్డుల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని మునిసిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. పలు వార్డుల్లో చెత్త ట్రాక్టర్లు వారానికోసారి వస్తుండటంతో ప్రజలు చెత్తాచెదారాన్ని ఊరి చివరన పారబోయాల్సిన దుస్థితి నెలకొంది. సైడ్‌డ్రెయినేజీల్లో పేరుకుపో యిన మురుగును కూడా సిబ్బంది తొలగించటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కాల్వల్లో చెత్తాచెదారం, మురుగు పేరుకుపోయి పందులు స్వైరవిహారం చేస్తుండటంతో దుర్వా సనతో ఉక్కిరిబిక్కిరవుతున్నామని అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదముందని ప్రజలు వాపోతున్నారు. మునిసిపల్ పారిశుధ్య సిబ్బంది కూడా కాల్వల్లో పేరుకుపోయిన మురుగు, చెత్తాచెదారాన్ని నామమాత్రంగా చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధ్వాన పారిశుధ్యంపై మునిసిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. మురుగుతో దుర్వాసన భరించలేక ప్రజలే కాల్వల్లో చెత్తా చెదారం, మురుగును తొలగించు కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురుగును తొలగించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

## జర్నలిస్టులపై కేసు కొట్టివేత

**ఖమ్మంలీగల్, మార్చి20, ప్రభాతవార్త:-** ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణతో పాటు మరో ముగ్గురిపై నమోదైన కేసులో సరైన సాక్ష్యాలు లభించకపోవడంతో ఖమ్మం మూడవ అదనపు ప్రథమశ్రేణి కోర్టు న్యాయాదికారిణి వినుకొండ మాధవి బుధవారం తీర్పును వెల్లడించారు. సదరు జర్నలిస్టులపై సాక్ష్యాలు లేకపోవడంతో నిర్దోషులుగా పరిగణిస్తూ ఆమె విడుదల చేశారు. 2021మార్చి 14వ తేదిన ఖమ్మం 3వ పోలీస్‌స్టేషన్‌లో బిఆర్ఎస్ పార్టీ సోషల్‌మీడియా ఇంచార్జీ మాటేటి కిరణ్‌కుమార్ జర్నలిస్టులపై ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నలుగురు జర్నలిస్టులపై వివిద సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసిన తదుపరి కేసును విచారించిన న్యాయాదికారిణి నిర్దోషులుగా పరిగణిస్తూ తీర్పును ప్రకటించారు.

## పోషణ పక్వాడ అవగాహన



**ప్రభాతవార్త ఖమ్మం, మార్చి20** జిల్లా సమగ్ర శిశు ప్రాజెక్టు అభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు నగరంలోని గోపాలపురం సెక్టార్ సుందరయ్యనగర్ సుందరయ్యనగర్ అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడ అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో తల్లి పిల్లల బరువు, ఎత్తు, సమతుల్య ఆహారం శిశు అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై దోహదపడాలని సర్కిల్ సూపర్‌వైజర్ కోటేశ్వరి సూచించారు. తల్లుల కమిటి నిత్యం పోషకాహార విషయంలో జాగ్రత్తలు పాటించాలని వేసవిని దృష్టిలో పెట్టుకొని కేంద్రాల్లో 12.30కల్లా మూసివేయాలని సూచించారు. కేంద్రాల్లో పరిశుభ్రత, పౌష్టికాహార తీరు తెన్నులను ఆమె పరిశీలించారు. సమ గ్ర శిశు అభివృద్దే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని అంగన్‌వాడీ వర్కర్లు ఆయాలు సమన్వయంతో పరిసరాల్లో అపరిశుభ్రత చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో రాజేశ్వరి, ఏఎన్ఎం అమృత, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు డి.విజయలక్ష్మి, జి.నాగమణి, ఆశావర కర్లు ఆయా సంపూర్ణ పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికలపై నోడల్ అధికారి శిక్షణ



**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 20 - ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలు 2024నకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలు అయినందున జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశాల మేరకు ఐడీవోసీ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎక్స్పెండెంచర్ నోడల్ అధికారి సయ్యద్ ఖుర్షీద్ ఆధ్వర్యంలో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం, ఇల్లెందు, పినపాక నియోజకవర్గాల అసిస్టెంట్ ఎక్స్పెండెంచర్ అబ్జర్వర్లు, అకౌంటింగ్ టీం, వీడియో వ్యూవింగ్ టీంలకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీంలను ప్రతీరోజూ మానిటరింగ్ చేయాలని, ఎన్నికల వ్యయం ఇతరత్రా అంశాలను సునిశితంగా పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి ఎండీ ఆలీంతో పాటు అన్ని నియోజకవర్గాల అసిస్టెంట్ ఎక్స్పెండెంచర్ అబ్జర్వులు, అకౌంటింగ్ టీం, వీడియో వ్యూవింగ్ టీం హాజరయ్యారు.

## ముత్యాలమ్మ గుడి చైర్మన్ అల్లాడి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ నూతన చైర్మన్‌గా దుమ్ముగూడెం గ్రామానికి చెందిన అల్లాడి వెంకటేశ్వరరావును గ్రామస్తులు ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. ముత్యాలమ్మ దేవాలయ ఆవరణంలో గ్రామసభ జరిగింది. ఈ గ్రామసభలో గతంలో దేవస్థానం అధ్యక్షుడిగా పనిచేసిన చుక్క గణేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు గత ఏడాది నిర్వహించిన జాతర జమ ఖర్చులను గ్రామసభలో తెలుపుటకు గత కొన్ని రోజుల క్రితం అంగీకరించారు. కానీ గ్రామసభలో ఎటువంటి జమ ఖర్చులు గ్రామస్తులకు చెప్పకపోవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు కమిటీని రద్దు చేసి కొత్త కమిటీని ఎన్నుకోవాలని పట్టుబడ్డారు. దీంతో స్టీరింగ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నూతన చైర్మన్‌గా అల్లాడి వెంకటేశ్వరరావుకు గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇదిలా ఉండగా గత ఏడాది నిర్వహించిన జాతర జమ ఖర్చులు వారం, వారం రోజులు వచ్చే ఆదివారం స్టీరింగ్ కమిటీ సభ్యులకు అప్పగిస్తానని మాజీ చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డి తెలిపారు. నూతనంగా ఎన్నికైన అల్లాడి వెంకటేశ్వరరావు గ్రామస్తులతో మాట్లాడుతూ .. అమ్మవారి దేవాలయ అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని, భక్తుల మనోబావాలను దెబ్బతీయకుండా అమ్మవారి గుడి అభివృద్ధికి సహాయ శక్తులా కృషి చేస్తానని ఈ అవకాశం కల్పించిన గ్రామస్తులకు, భక్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు శిరపు వెంకటరమణ, కొత్తూరు సీతారామారావు, పలువురు దేవస్థానం మాజీ చైర్మన్‌లు, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## చెక్‌పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-జాయింట్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్ వెల్లడి**

**నేలకొండపల్లి, మార్చి 20 ప్రభాతవార్తః** చెక్‌పోస్టు వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని తప్పక తనిఖీ చేయాలని జాయింట్ కలక్టర్ మధుసూదన్‌నాయక్ ఆధేశించారు. బుధవారం పైనంపల్లి గ్రామం వద్ద గల సూర్యాపేట-ఖమ్మం జిల్లాల సరిహద్దులోని అంతర్ జిల్లా చెక్‌పోస్టును ఆయన ఆకస్మికంగా సందర్శించారు. చెక్‌పోస్టు రికార్డులను ఆయన పరిశీలించారు. చెక్‌పోస్టు అధికారులకు, సిబ్బందికి ఆయన పలు సూచనలు చేసారు. చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీని ఆయన స్వయంగా పరిశీలించారు. అలాగే, పైనంపల్లి, చెరువుమాధారం, రాజారామ్‌పేట పోలింగ్ స్టేషన్‌లను ఆయన సందర్శించి, పరిశీలించారు. అధికారులకు ఆయన పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ గౌరీశంకర్, గిర్దావర్ ఏ.మధుసూదనరావు, ఆర్అండ్‌బి ఏఇ ప్రసాదు, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటుహక్కు వజ్రాయుధం

**- పినపాక ఎలక్ట్రోరల్ రిజిష్ట్రేషన్ అధికారి, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**

**- ఓటుహక్కు పవిత్రమైనది**

**- మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 20 ః**





ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం ఓటుహక్కు అని, ఓటుహక్కును వినియోగించుకోవడం ప్రథమ కర్తవ్యమని పినపాక నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రతిఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలని, ఓటుహక్కు ప్రాముఖ్యత, ప్రజాస్వామ్యానికి ప్రాణం ఓటు అంటూ రెవెన్యూ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని, ఓటు ప్రాధాన్యత తెలుసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఓటుహక్కు నమోదుచేసుకోవాలన్నారు. ఓటు వినియోగం, ఓటుహక్కు శాతాన్ని పెంచుకోవాలన్నారు. అనంతరం మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రథమ కర్తవ్యమని, ఓటు విలువ గురించి, ప్రయోజనం గురించి ఓటర్లకు తెలియజేయడం, ఓటుహక్కు వినియోగం, ఓటు శాతాన్ని పెంచేందు కోసం అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. తొలుత మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులు, అధికారులు, యువతతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి ఓటు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, పోలీస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖురాన్‌తోనే మానసిక ప్రశాంతత

**ముఫ్తీ అబ్దుల్ రవూఫ్‌ఖాన్**

ఖమ్మం, మార్చి20, (ప్రభాతవార్త):-

పవిత్రగ్రంథం ఖురాన్‌ను చదవడం నేర్వడం ఆచరించడం ద్వారా ప్రతి మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ముఫ్తీ మహ్మద్ అబ్దుల్ రవూఫ్‌ఖాన్ ఖాస్మీ నగరంలోని గొల్లగూడెం ఏరియా నందు గల తాలిముల్ ఇస్లాం మదర్సాలో సోమవారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడైతే మనిషి ప్రశాంతంగా ఆలోచించడం మొదలు పెడతాడో అప్పుడు సమాజంలోని ఏ సమస్యలే తలెత్తబోవని, తద్వారా అది మానవాళి వికాసానికి దోహదం చేస్తుందని



అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక తరావీహ్ సమాజ్ ద్వారా తొమ్మిది రోజుల్లోనే ఖురాన్ పఠనం పూర్తి చేశారు. ఈ సందర్భంగా మదర్సాలో జరిగిన ఖత్మే ఖురాన్ వేడుకలో ముఫ్తీ రవూఫ్‌ఖాన్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. నేటి తరం పిల్లలు ఖురాన్‌ను ప్రేమించడం, గౌరవించడం గురించి నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని గుర్తు చేశారు. మనిషి తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలంటే విశ్వాసం ఒక్కటే ఆయుధమని ఆయన అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ అల్లాపై విశ్వాసంతో జీవించడం నేర్చుకోవాలన్నారు. ఇస్లాం ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఒక్కరు మరో పదిమందికి చేరవేయాలని సూచించారు. తమ పక్కన ఉండే పోరుగువారి ఆకలిని తీర్చమనే గొప్ప మానవతను చాటి చెప్పిందే ఇస్లాం అన్నారు. అందుకే ఇస్లాంను ఇతరులు చూసి నేర్చుకునే విధంగా ముస్లింలు ఆచరణలో ఉండాలని హితవు పలికారు. అంతకు ముందు జరిగిన ఇఫ్తార్ విందుకు నగర నలు మూలల నుంచి ముస్లింలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## ముగిసిన ఖమ్మం బార్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

ఖమ్మంలీగల్, మార్చి20, (ప్రభాతవార్త):

2024-25 సంవత్సరానికి జరుగుతున్న జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలలో నామినేషన్ల ప్రక్రియ బుధవారంతో ముగిసింది. అధ్యక్ష పదవికి 3నామినేషన్లు, ప్రధాన కార్యదర్శి పదవికి 2నామినేషన్లు, గ్రంథాలయ కార్యదర్శి పదవికి 2నామినేషన్లు, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ, కోశాధికారి క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శి, మహిళా ప్రతినిధి పోస్టులకి ఒక్కొక్క నామినేషన్లు మాత్రమే దాఖలు అయ్యాయి. అధ్యక్ష పదవికి చిలుకూరి స్వర్ణకుమారి, నెరెళ్ల శ్రీనివాసరావు, కన్నెబోయిన నాగేశ్వరరావు ఉపాధ్యక్ష పదవికి కె.ఉపేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పదవికి చింతనిప్పు వెంకటేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాస్ చౌదరి, జాయింట్ సెక్రటరీ పదవికి కందే వెంకటేశ్వర్రావు, కోశాధికారి పదవికి ఎజ్జగాని శ్రీనివాసరావు, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శి పదవికి అలవాల యుగంధర్‌రావు, గ్రంథాలయ కార్యదర్శి పదవికి కన్నెగంటి గోపి, దేవరకొండ కళ్యాణి, మహిళా ప్రతినిధి పదవికి తన్నీరు లలిత నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం నామినేషన్ల పరిశీలన అనంతరం తుది జాబితాను సాయంత్రం 5గంటలకు ప్రకటిస్తామని బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారులు మారగాని శ్రీనివాసరావు, కూరపాటి శేఖర్‌రాజు, రాయల పావెల్‌లు తెలిపారు.

## ఆర్‌టిసి లీగల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నాగటి రాము

ఖమ్మం లీగల్, మార్చి20, (ప్రభాతవార్త):-



ఖమ్మంనగరంలో నిజాంపేటకు చెందిన సీనియర్ న్యాయవాది నాగటి రాముకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ఖమ్మం లీగల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా మార్చి6న నియమిస్తూ తెలంగాణ రా ష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు ఉత్తర్వులు జారీ చేశారు. నాగటి రాము 2005 లో బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఎన్‌రోల్ చేసుకొని ఖమ్మం పట్టణంలో సీనియర్ న్యాయ వాది తుళ్లూరి రమేష్‌బాబు దగ్గర జూనియర్‌గా పనిచేశారు. పలువురు సీనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## ఐఏఎల్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు తరగతులు

ఖమ్మంలీగల్, మార్చి20, (ప్రభాతవార్త):-

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు శనివారం ఉదయం 11గంటలకు కవిత మెమోరియల్ డిగ్రీ కాలేజీలో తరగతులు నిర్వహిస్తామని ఐఏఎల్ అధ్యక్షులు షేక్ లతీఫ్, ప్రధాన కార్యదర్శి ఒరుగంటి శేషగిరిరావులు తెలిపారు. ఈ తరగతులు ఏజెన్సీలా, ఆర్డ్ ఆఫ్ క్రాస్ ఎక్స్ మినేషన్‌కు న్యాయవాదులు హాజరుకావాలని కోరారు

## ఎలక్షన్ స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన కమిషనర్

కార్పొరేషన్, మార్చి20, (ప్రభాతవార్త):-

నగరంలోని పార్లమెంట్ ఎలక్షన్ స్ట్రాంగ్ రూమ్ కోసం పొన్నెకల్లులోని శ్రీచైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజీని కమిషనర్ ఆదర్శ సురభి సోమవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంలో పార్లమెంట్ ఎలక్షన్స్ సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, ఇన్ రూమ్ ఏర్పాట్ల గురించి కమిషనర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏ ప్రదేశంలో పెడితే బాగుంటుంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కావాల్సిన ఏర్పాట్లను ఎలా చేయాలని సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగింది. అదే విధంగా రిసెప్షన్ సెంటర్ ఎలా ఏర్పాటు చేస్తే బాగుంటుందని అధికారులతో మాట్లాడటం జరిగింది. కాలేజ్ లోపల స్ట్రాంగ్ రూమ్‌ని ఎలా ఉంచాలి అనే దానిపై కూడా అధికారులతో మాట్లాడారు. ఈ ఏర్పాట్లను ఎలక్షన్ రోజు, డిస్ట్రిబ్యూషన్ రోజు, కౌంటింగ్ రోజు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా జాగ్రత్తలు



## చెక్‌పోస్ట్‌ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ ఆదర్శసురభి**

కార్పొరేషన్, మార్చి20, (ప్రభాతవార్త):-

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా నగరంలో చెక్‌పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ ఆదర్శసురభి అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ సర్కిల్, బైపాస్‌రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి చెక్ పోస్ట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటిష్ఠ నిఘా చర్యలు చేపట్టి విస్తృత తనిఖీలు నిర్వహించాలన్నారు. నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని వారు కోరారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి, సిసి కెమారాలను ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు. ప్రతి చెక్‌పోస్టులో వీడియోగ్రఫీకి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. 24గంటల ప్రతిష్ట నిఘా పెట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజి శుభ్రం

కార్పొరేషన్, మార్చి20, (ప్రభాతవార్త):-

నగరంలోని 41వ డివిజన్‌లోని తుమ్మల గడ్డ, చెరువుబజార్, లకారంట్యాంక్ బండ్ నగర ప్రజలు మురుగువాసనతో, దోమలతో అనేక ఇబ్బందులు పడుతున్నా రు. అది గమనించిన డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ స్వయంగా పరిశీలించి ఎస్ఈ రంజీత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఏఈ వారి సిబ్బందితో మేజర్ డ్రైన్‌లో అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్ పనులను సోమవారం నుంచి ప్రారంభించారు. మొదటగా లకారం చెరువు అలుగుల వద్ద నుండి హాస్పిటల్ రోడ్డు కల్వర్టు వరకు ఈ పనులు స్టార్ట్ చేసి మురుగు, తూటికాడ చెత్తను చైన్ ప్రొక్లెన్



సహాయంతో క్లియర్ చేశారు. ఈ పనులను కార్పొరేటర్ కర్నాటి పాల్గొని పరిశీలించారు. ఆ మురుగునీరు వెంటనే క్రిందకు పంపి ఈ సమస్యను తక్షణమే క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ, డివిజన్ జవాన్ సంపత్, మున్సిపల్ వర్కర్స్, వర్క్ సిబ్బంది పాల్గొన్నారు.

## సప్తకళా సమ్మేళనంలో బ్రోచర్ విడుదల

ఖమ్మం కల్చరల్, మార్చి20, (ప్రభాతవార్త):-

నగరంలోని స్థానిక భక్తరామదాస్ కళాక్షేత్రంలో ఈనెల 24న ఫైర్ ప్రార్థవిక పండు ఎంటర్‌టైన్‌మెంట్ వారి సమర్పించు సప్తకళా సమ్మేళనం ఆదివారం సాయంత్రం 6.30కు నిర్వహించే బ్రోచర్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాపరిషత్ అధ్యక్ష కార్యదర్శులు కళాసారధి డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత విచ్చేసి బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలను కళాకారులను ప్రోత్సహించడానికి ఖమ్మం కళాపరిషత్ వారు ఎప్పుడు ముందంజలో ఉంటారన్నారు. అదే విధంగా ఫైర్ రవి అనే కళాకారుడు చిన్నప్పటి నుంచి చాలా



కష్టపడి పైకి వచ్చాడని ఇలాంటి కళాకారులను ప్రోత్సహించడం మా బాధ్యత అని ఈ సందర్భంగా కొనియాడారు. అదే విధంగా మార్చి24 ఆదివారం సాయంత్రం 6.30కు జరగబోయే సప్త కళా సమ్మేళనంనకు జిల్లాలో ఉన్న ప్రజలు, కళాకారులు, కళాపోషకులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం

రఘునాథపాలెం, మార్చి20, (ప్రభాతవార్త):

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నా ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పివోడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి మాస్‌లైన్ ఖమ్మంజిల్లా కార్యదర్శి ఝాన్సీ లక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం వేపకుంట్ల గ్రామంలో ప్రగతిశీల మహిళ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేండ్ల నుండి మతోన్మాద పాసిస్టు విధానాలను అనుసరిస్తూ పదిలో మేధావులు మైనార్టీ వర్గాలపై దాడులు నిర్వహిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ఈసారి జరగనున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని హెచ్చరించారు. విద్య, వైద్యం, వేతనాల అన్నింటిలో అడుగడుగునా మహిళలు వివక్షకు గురవుతున్నారని నూటికి



70శాతం మోసానికి గురవుతున్నారని ఇటీవల నిర్వహించిన ఓ సర్వే సంస్థ వెల్లడించిన సందర్భాన్ని గుర్తు చేశారు. దోపిడి అసమానతలకు వ్యతిరేకంగా కష్టానికి తగిన ఫలితం రాబట్టడానికి శ్రామిక మహిళలంతా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు స్వాతి, మండల కార్యదర్శి పద్మ, రేణుకమ్మ, వనత, సుగుణమ్మ, రమాదేవి, విజయ, యల్లమ్మ, సంతోషం, పద్మ, నాగమణి, ఉమ పాల్గొన్నారు.




మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం

# కార్యకర్తలకు అండగా ఉంటా

## ఎమ్మెల్యే పాయం

పినపాక, మార్చి 20, (ప్రభాతవార్త

పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలో పర్యటించి పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. అదేవిధంగా ఏడూళ్ళ బయ్యారం క్రాస్‌రోడ్డులో సీనియర్ నాయకులు మట్టపర్తి త్రిమూర్తులు కుమార్తె గౌరి విజయభార్గవి ప్రదానం కార్యక్రమంలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, నాయకులు ఉడుముల లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శంకరయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కొరసా ఆనంద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

అశ్వాపురం,మార్చి20,(ప్రభాతవార్త.



మండలపరిధిలోని తుమ్మలచెరువు పంచాయతీలోని రైతువేదికలో బుధవారం బూర్గంపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలస్థాయి పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసీడీఎస్ సీడీపీఓ ప్రమీల ఏసీడీపీఓ రేవతి హాజరయ్యారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం చిన్నారులకు అన్నప్రాశన అక్షరభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరై పౌష్టికాహారాలను తీసుకోవాలని,కేంద్రాలలోని టీచర్లు ఇచ్చే సూచనలు సలహాలు పాటించాలన్నారు.క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకొని పుష్టికరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లీ బిడ్డ సురక్షితంగా వుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రాజేశ్వరి సక్కుబాయి బ్లాక్ కో ఆర్డినేటర్ శంకర్ అంగన్‌వాడీ టీచర్లు మొదటిరోజు పదిపరీక్షలకు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు స్థానిక మహిళలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణ చేస్తే కఠిన చర్యలు

### తహసీల్దార్ సూర్యనారాయణ

పినపాక, మార్చి 20, (ప్రభాతవార్త



మండలంలో అక్రమంగా ఇసుక తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సూర్యనారాయణ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మండల పరిధిలోని పలు ఇసుక రీచ్‌లను పరిశీలించారు. మండల వ్యాప్తంగా వాగుల్లో, గోదావరిలో ఇసుకను అక్రమంగా తరలించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. స్థానిక పోలీసు, రెవెన్యూ ఆధ్వర్యంలో అక్రమ ఇసుకపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇసుక కావాల్సిన వారు మన ఊరు, మన ఇసుకలో నమోదు చేసుకుని చలానా అనంతరం ఇసుకను తోలుకోవాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా స్థానిక మండల ప్రజలు సహకరించాలని కోరారు. మన ఊరు, మన ఇసుక కార్యక్రమం వలన ఆయా పంచాయతీలకు ఆర్థిక వనరులు సమకూరడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ఇప్పటికే ఇసుక అక్రమ రవాణా చేసిన ట్రాక్టర్‌లను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశామన్నారు.

## మణుగూరులో లెప్రసీ సర్వే

మణుగూరు, (ప్రభాతవార్త, మార్చి 20 :

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గాంధీనగర్‌లో లెప్రసీ సర్వే నిర్వహించారు. అనుమానిత కేసులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వర్లరావు, హెచ్‌ఈ విజయ్‌కుమార్, రాంప్రసాద్, కుమారి తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో ఉద్యోగాలకు వయస్సు 45కు పెంచాలి

### - సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్

మణుగూరు, (ప్రభాతవార్త, మార్చి 20 :



సింగరేణి సంస్థలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కోసం వయస్సు పరిమితిని 45 సంవత్సరాలకు పెంచాలని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు 45 సంవత్సరాల వరకు ఉద్యోగ అవకాశం కల్పించిందన్నారు. సింగరేణిలో మాత్రం ఉద్యోగాలలో నిరుద్యోగ యువతకు కేవలం 35సంవత్సరాల వయస్సు నిబంధన ఉందన్నారు. దీనిని 45 సంవత్సరాలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సోందె కుటుంబరావు, బాడిశ సతీష్‌లు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి స్థలం పరిశీలన

మణుగూరు, (ప్రభాతవార్త, మార్చి 20 :

మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో టాటా టెక్నాలజీ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణం కోసం బుధవారం టాటా కంపెనీ రిప్రజెంటేటివ్ బసవరాజు బృందం స్థలాన్ని పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసం తీసుకున్న నిర్ణయంలో భాగంగా ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కావాల్సిన వసతులు, స్థల పరిశీలన వంటి అంశాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికతను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో టాటా కంపెనీ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందుకోసం స్థలం పరిశీలించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, మణుగూరు ఐటీఐ కళాశాలల ప్రిన్సిపాల్స్ శ్రీనివాసరావు, ప్రభాకర్, ట్రైనింగ్ అధికారి రవి, ఏటీవోలు మయ్యా శ్రీనివాసరావు, జీవీ.కృష్ణారావు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## సంతోష్ మారుతీ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభం

మణుగూరు, (ప్రభాతవార్త, మార్చి 20 :



మణుగూరు మండల కేంద్రంలోని గుట్టమల్లారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంతోష్ మారుతీ వారి సర్వీసింగ్ సెంటర్‌ను బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో సర్వీసింగ్ సెంటర్‌ను ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. తొలుత ఎమ్మెల్యే పాయంకు సంతోష్ మారుతీ షోరూమ్ నిర్వాహకులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 20, (ప్రభాతవార్త

మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ పక్వాడ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరి ంచుకొని తిమ్మరా యినిపహాడ్ సెక్టార్ పరిధిలోని ఎల్లాయిగూడెం, కందిగడ్డతండా, తిమ్మరాయినిపహాడ్ గ్రామాల్లో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. తల్లిదండ్రులు, చిన్నారులతో ప్రతిజ్ఞ చేయించారు. పోషణ మాసం యొక్క ప్రత్యేకతపై అవగాహన కల్పించారు. బాల్యం నుంచే పిల్లల ఆరోగ్యం, పోషణపై దృష్టిపెట్టాలన్నారు. తగినంత పౌష్టికాహారం అందిస్తేనే చిన్నారులు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## మెపా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా దండు చిరంజీవిముదిరాజ్ నియామకం

నర్సంపేట, మార్చి 20, (ప్రభాతవార్త

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన మెపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన దండు చిరంజీవి ముదిరాజ్‌ను మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) యూనియన్‌కి రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్‌కుమార్, గౌరవ అధ్యక్షులు డా.బి.జగన్మోహన్‌ముదిరాజ్‌లు నియామకపత్రం చిరంజీవికి అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవికి ముదిరాజ్ పెద్దలు, ఆయన అభిమానులు కులాలకు సంఘాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం అందరినీ కలుపుకొని ముందుకు వెళతానని, రిజర్వేషన్ సాధన కోసం ఐక్య ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ పదవి అప్పగించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# కన్నుల పండుగగా శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం

### భారీగాహాజరై తిలకించిన భక్తులు,గ్రామస్తులు
### భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు
### తుంబూరు దయాకర్ రెడ్డి కి ఘన సత్కారం



కామేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పండితాపురం లో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా జరుగుతున్న జాతర కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా క్యాంప్ ఆఫీస్ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, ఖమ్మం రూరల్ ఏసిపి బి. తిరుపతిరెడ్డి, కారేపల్లి సిఐ బి.తిరుపతి రెడ్డి, కామేపల్లి ఎస్సై పి.ప్రవీణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడేపూడి విఠల్ రావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామిని బుధవారం దర్శించుకున్నారు.వారికి కొమ్మినేపల్లి,కొండాయిగూడెం, పండితాపురం భక్త బృందం ఘనస్వాగతం పలికారు.వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి సత్కరించారు.కళ్యాణ మహోత్సవం సందర్భంగా జరుగు జాతర కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా జాతరలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్ రావు తన సొంత ఖర్చులతో, వితరణతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదాన కార్యక్రమాన్ని పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాలంటీర్లుగా పనిచేసి ప్రశాంతంగా జరిపారు.ఈ దైవ సన్నిధిలో ఎలాంటి గొడవలు కాకుండా ప్రశాంతంగా స్వామి వారి కళ్యాణం జరుపుకోవాలని,ఖమ్మంఏసిపి బి.తిరుపతిరెడ్డి సూచించారు.దగ్గరుండి మల్లి బాబు యాదవ్ పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహా నాయక్, మేకల మల్లికార్జునరావు, మేకపోతుల మహేష్, ధరావత్ అనురాధ, తోటకూరి భద్రయ్య, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ఎల్హెచ్పిఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, అంబడిపూడి వెంకటేశ్వర్లు, దొడ్ల వేణు, తొండల ముత్తయ్య, బండి లక్ష్మీ నుర్సు, బండి ఉపేందర్, మేకల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.







## కామేపల్లి సొసైటీ తాత్కాలిక చైర్మన్‌గా వెంకటనర్సమ్మ





కామేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త: కామేపల్లి సొసైటీ తాత్కాలిక చైర్మన్ గా సాతానిగూడెం గ్రామానికి చెందిన డైరెక్టర్ దొంగల వెంకటనర్సమ్మను బుధవారం ఎన్నిక చేస్తూ ఖమ్మం డిసివో ఆఫీసుకు చెందిన అసిస్టెంట్ రిజిస్టార్ సిహెచ్ రవికుమార్ ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చైర్మన్ గా ఉన్న తీర్దాల చిదంబరరావు పై డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గారు.దీంతో వైస్ చైర్మన్ గా ఉన్న కాట్రాల రోశయ్యకు తాత్కాలిక చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు.కాగా మళ్ళీ డైరెక్టర్లు రోశయ్య పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గారు.దీంతో మిగిలిన డైరెక్టర్ లు మళ్ళీ వైస్ చైర్మన్ ను లాటరీ పద్దతిలో ఎన్నుకోగా దొంగల వెంకటనర్సమ్మ ను వైస్ చైర్మన్ తో పాటు తాత్కాలిక చైర్మన్ గా ఎన్నిక చేశారు.ఈనెల 22న ఉదయం 11 గంటలకు పూర్తి స్థాయి చైర్మన్ ను ఎన్నిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఈవో గాదె నాగయ్య, సొసైటీ డైరెక్టర్లు పుచ్చకాయల వీరభద్రం,ములకలపల్లి కరుణ,దేవెండ్ల యాదగిరి,నకినాల పద్మ,తుమ్మలపల్లి వీరయ్య,హట్కర్ లక్ష్మీ,పింగలి నాగభూషణం,భూక్యా జేత్రాం,భట్టు పెంటియా,గుజ్జర్లపూడి రాంబాబు పాల్గొన్నారు.

## వాహనదారులు ఫిల్లింగ్ స్టేషన్ ను సద్వినియోగం చేసుకోవాలి





కామేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త: వాహనదారులు, ప్రజలు ఫిల్లింగ్ స్టేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి కోరారు.బుధవారం కామేపల్లి క్రాస్ రోడ్ లో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర ధనలక్ష్మీ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించారు ప్రజలకు,వాహనదారులకు మరింత చేరువలో పెట్రోల్, డీజిల్ ఉండేందుకు అతి సమీపంలో బంకులు ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు.ప్రజలు ఈ బంకులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజల సమస్యలు తీర్చడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమం లో ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్,ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు దారావత్ బాషా నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, షేక్ ఫత్తే మహమ్మద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, దొడ్డిగర్ల సుందరం, అజ్మీర రామదాసు నాయక్,అజ్మీర హరి, నాయక్ అజ్మీర అర్జున్,అజ్మీర రాజు నాయక్, కాంగ్రెస్ నాయకులు మద్దిన్ని నరసింహారావు, నల్లమోతు వెంకటనర్సయ్య, అజ్మీర పాపియా, అజ్మీర బద్రు, మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, అజ్మీర శివ,తులసి, పిన్ని కోటేశ్వరావు, నల్లమోతు రవి, నల్లమోతు రంగారావు, ఏపూరి మల్లికార్జునరావు, నలమోతు రామకృష్ణ ప్రసాద్,బోడరాజేష్,వినోద్,సాంబ పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గంఎన్నిక



గుండాల, మార్చి 20 ప్రభాతవార్త : మండలంలో నూతన ప్రెస్‌క్లబ్‌ను బుధవారం కమిటి సభ్యులు ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా తవిడిశెట్టి నాగరాజు, కార్యదర్శిగా యండి యాకూబ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని అన్నారు. అందరూ ఐక్యంతో ముందుకు సాగాలని ప్రెస్‌క్లబ్ నియమ నిబంధనలు ప్రతీఒక్కరూ పాటించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాడి రాజు, పెండెకట్ల సత్యం, మార్త రామకృష్ణ, బత్తిని సారంగపాణి, గడ్డం నారాయణ, వూకె రామకృష్ణ, మాచర్ల వంశీ, జావిద్‌పాష తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక టిప్పర్ పట్టివేత

తల్లాడ, మార్చి 20, ప్రభాతవార్త మండల పరిధిలోని నూతనకల్‌లో ఇసుక టిప్పర్‌ను తల్లాడ పోలీస్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రా ప్రాంతం నుంచి ఐదు టిప్పర్లు నూతనకల్ వచ్చి ఇసుక రవాణ చేస్తుండగా నాలుగు టిప్పర్లు దింపి వెళ్ళిపోగా ఓ టిప్పర్‌ను పోలీస్‌లు స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు యజమానిపై ఎస్సై బి. కొండలరావు కేసు నమోదు చేసి టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా మండలంలో మూడు కోట్ల రూపాయలకు పైగా కాంట్రాక్టు పనులు మంజూరు కాగా దానికి ఇసుక అవసరం ఉండటంతో అక్రమంగా లారీ యజమానులు ఇసుకను తరలిస్తుండటంతో పోలీస్‌లు లారీలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారు.

### ఘనంగా సత్తెమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం



అన్నపురెడ్డిపల్లి, మార్చి 20, ప్రభాతవార్త మండల పరిధిలోని జానకీపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న సత్తెమ్మతల్లి దేవాలయఅష్టమ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆద్వర్యంలో జరిగిన ఈ వార్షికోత్సవవేడుకలలో గ్రామంలోని మహిళలు బోనమెత్తి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసినమహా అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. భక్తులకుఇబ్బందులు కలుగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

### ఇసుక ట్రాక్టర్ సీజ్, కేసు నమోదు



అన్నపురెడ్డిపల్లి, మార్చి 20, ప్రభాతవార్త అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్థానిక పోలీసులు బుధవారంతెల్లవారుజామున మండల పరిధిలోని బూర్గుడెం వద్ద సీజ్ చేశారు. ఎస్సై చంద్రశేఖర్ తెలియజేసిన వివారాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న తమ సిబ్బంది ట్రాక్టర్‌ను, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకోవటం జరిగిందని, అనుమతులు లేకపోవటంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్‌పై కేసు నమోదు చేయటం జరిగిందని తెలియజేశారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసినా,కోడి పందేలు, పేకాటలు వంటి అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడినా చట్ట ప్రకారం చర్యలు తప్పవనిహెచ్చరించారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

## హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్






*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ ప్రాంగణంలో బుధవారం పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ), అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి వేణుగోపాల్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సెక్టార్ అధికారులకు, ఎంసిసి ఫ్లయింగ్ స్క్వాడ్, నిఘా బృందం సభ్యులకు పలు సూచనలు చేశారు. ఎటువంటి కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలు జగరకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఇబ్బందులు పడకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, వసతులు కల్పించాలని, ర్యాంప్, ఎలక్ట్రిసిటి, మంచినీరు వంటి వసతులు కలి ంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల కొరకు దివ్యాంగులు మరియు 85 సంవత్సరాలు పై బడిన వృద్ధులకు ఇంటివద్దనే ఓటు హక్కు సౌకర్యం కల్పించడం జరిగిందని ఇందుకు గాను నియోజకవర్గంలోని తహశీల్దార్‌లు తగు ఏర్పాట్లు చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల తహశీల్దార్‌లు కృష్ణప్రసాద్, సిహెచ్ నరేష్, డి జగదీశ్వరప్రసాద్, బి సంధ్యారాణి, పుల్లారావు, ఎన్నికల నయాబ్ తహశీల్దార్ రామకృష్ణ, ఐదు మండాల ఎంపిడిఓ, సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనాధ శవానికి అంత్యక్రియలు

## మానవత్తం చాటుకున్న బాలు చారిటబుల్‌ట్రస్ట్



*ఖమ్మం,మార్చి20, ప్రభాతవార్త:-*

ఖమ్మం నగరంలోని త్రీటౌన్ ఏరియాలో అనాధ వృద్ధుడు బుధవారం ఆకాల మరణం చెందాడు.స్థానికులు బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాలుకు ఇచ్చిన సమాచారం మేరకు ప్రకాష్‌నగర్,వైకుంఠదామంలో ఆనాధ వృద్ధ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ ఖమ్మంలోని 60వ డివిజన్‌లలో ఉన్న నివాస రోడ్ల వెంట గుర్తు తెలియని వ్యక్తి ఆకాల మరణం చెందాడని, స్థానికులు తెలిపిన సమాచారం మేరకు అతను ఆనాధగా ఉంటున్నాడని, నా అనే వారు ఎవరు లేకపోవడంతో ప్రజలు విజ్ఞప్తి మేరకు తన సొంతఖర్చులతో అనాధ శవానికి తమ సిబ్బంది సహకారంతో అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు.అనాథ శవాలకు అంత్యక్రియలు, వృద్ధులు,వికలాంగులు,బిక్షాటన చేసే వారికి సామాజిక సేవలో భాగంగా భోజనం,పండ్లు,బ్రెడ్, బట్టలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ అంత్యక్రియ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యరాలు కుక్కల ప్రవళిక,పంది,వేణు,కె.సైదులు,గట్టికొండ చుక్కయ్య,కె.కాశయ్య,పడిశాల వీరస్వామి,సీతారాములు,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం






*వైరా,మార్చి20,ప్రభాతవార్త:*

గర్భిణీలకు పోషఖ విలువలు నెల నెల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజే యడం కోసం పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా లయన్స్‌క్లబ్ వైరా ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని మండలంలో ఉన్న అనేక అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామాగ్రిని బీరువాలను అందించామని, గతంలో కూడా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శ్రీమంతాలు చేపట్టామని లయన్స్‌క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరు మధుసూదన్‌రావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు సామూహిక శ్రీమంతం కార్యక్రమంలో మాట్లాడారు. వైరా, కొణిజర్ల సెక్టార్లలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని 27 మంది గర్భిణీలకు రూ.20వేలు విలువ చేసే చీర, శ్రీమంతపు కిట్టును




అందజేసానత్ సావమావి ా క ంగా శ్రీమంతం వేడుకలు నిర్వహించి బుధవారం అందజేశామని తెలిపారు. శ్రీమతం కార్యక్రమంలో పాల్గొన్న సిడిపివో కమలప్రియ, అదనపు సిడిపివో ఉషారాణి, హెల్త్ సెంటర్ హెడ్‌నర్స్ రాజేశ్వరి మాట్లాడుతూ గర్భిణీలు పరీక్షలు చేయించుకుంటూ అందుకు సంబంధించిన మందులు వాడాలని అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే పోషణ పదార్ధాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని పుట్టే పిల్లలకు ఆరోగ్యంగా ఉండేవిధంగా ప్రతిఒక్కరూ నియమాలను పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అవసరమైన సందర్భాల్లో కేంద్రాలను సందర్శించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులుతో పాటుగా కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, నంబూరు విజయరాణి, కన్యదారి హనుమాయమ్మ, బండారు సరిత, సత్యవతి, కొమిరిశెట్టి శ్రీధర్, చింతోజు నాగేశ్వరరావు, సీత, నీరజ, పదిమల పుష్పలత, ఏపూరి రాజారావు, గద్వాల్ రవీందర్, కొల్లా రాంబాబు, కట్ల సురేష్, తాడికొండ రాము, పులి కృష్ణార్జున్‌రావు, ఏడునూతల శ్రీదేవి, అంగన్‌వాడీ సిబ్బంది చెరుకూరు వాసవి, శారద, దయామణి, అరుణ తదితరులు పాల్గొని గర్భిణీలకు ఆశీస్సులు అందజేశారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## అంగరంగ వైభవంగా రామాలయ ప్రతిష్ఠ వేడుకలు

## భారీగా తరలి వచ్చిన భక్తులు- భక్తులకు అన్నదానం




*అశ్వారావుపేట రూరల్, మార్చి 20 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో బుధవారం శ్రీ కోదండరామాలయ ప్రతిష్ఠ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారుజామునుండి విశేష పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. భక్తజన సందోహం మధ్య



ద్వజస్తంభ ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకలను వేదమంత్రోక్షారణల మధ్య పురోహితుల ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతిష్ఠా వేడుకలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల



నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కాగా ఆలయ ప్రాంగణంలో మద్యాహ్నాం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అనేక మంది భక్తులు పాల్గొని స్వామివార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

## చెక్‌పోస్టు తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్



*అశ్వారావుపేట అర్బన్, మార్చి 20 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ), అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి వేణుగోపాల్ స్థానిక ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు వద్ద గల రికార్డులను పరిశీలించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల నియయావళి ప్రకారం ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, చెక్‌పోస్టు వద్ద కేటాయించబడిన సిబ్బంది ఎటువంటి అలసత్వం వహించకుండా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ నేతకు కార్పోరేషన్ చైర్మన్ ఇవ్వాలి

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్ష నాయక్



*కారేపలి, మార్చి 20, ప్రభాతవార్త :*

జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎడవల్లి సంతోష కు నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు గుగులోతు హర్ష నాయక్ ఓబీసీ సెల్ చైర్మన్ బోళ్ళ రమేష్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సాయి కిరణ్ అన్నారు మండల కాంగ్రెస్ పార్టీ బుధవారం క యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగుళోత్ హర్ష నాయక్, ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమయ్యే క్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు ఎన్నికల సమయంలో యువకులను చైతన్య పరుస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు పలు కార్యక్రమాలు నిర్వహించి పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు అన్నారు కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పరిపాలనలో ప్రజలకు మాట ఇచ్చిన విదంగా ప్రజలకు చేరువలో పరిపాలన తీసుకు వచ్చామన్నారు. గత పది సంవత్సరాలుగా పార్టీకి వెన్నంటి ఉంటూ ఎన్నో కేసులను ఎదుర్కొంటూ పార్టీ కోసం విశేష కృషి చేశారన్నారు జిల్లా యూత్ అధ్యక్షులుగా యువతను చైతన్య పరచడంలో, యువతే భావితరాలకు భవిష్యత్తు అనే రీతిలో యువతను ఆకట్టుకొని కాంగ్రెస్ గెలుపులో ముఖ్య భూమిక పోషించారని అన్నారు పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయాలనేరీతిలో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని, ఇదే రీతిలో జిల్లా యూత్ అధ్యక్షులు సంతోష్ కు కార్పొరేషన్ చైర్యన్ పదవిని కట్టబెట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ సెల్ అధ్యక్షుడు బొల్ల రమేష్, ఎన్ఎస్యుఐ అధ్యక్షులు సాయి కిరణ్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు గుగులోత్ రాజేష్, లా వుడియా రాజకుమార్ రఘు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వేటగాళ్ల ఉచ్చులకు కొండ గొర్రె బలి- అటవీ అధికారుల అదుపులో వేటగాడు

## - మరో ఇద్దరు ఉన్నారని చెప్పిన వేటగాడు - విచారణ చేస్తున్న అటవీ శాఖ అధికారులు

## - ఎఫ్ ఆర్ ఓ సిద్ధార్ధ రెడ్డి





*కారేపల్లి,మార్చి 20, ప్రభాతవార్త :*

అడవిలో వేసిన ఉచ్చులకు కొండ గొర్రె బలైనట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిద్ధార్ధ రెడ్డి తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి బుధవారం ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని జైత్రం తండాకు చెందిన పడిగ అంజి మంగళవారం రాత్రి కారేపల్లి రేంజ్, చీమల పాడు సెక్షన్, చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ లో అడవి జంతువుల కోసం ఉచ్చులు ఏర్పాటు చేయాగా, ఒక కొండ గొర్రె ఆ ఉచ్చులో పడి చనిపోయిందని తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం తాను అటవీ అధికారులతో కలసి వెళ్లి పడిగ అంజిని విచారించగా, అతడు ఉచ్చులు వేసినట్లు ఒప్పుకున్నాడని, అతని వద్ద రెండు కేజీల కొండ గొర్రె మాంసం దొరికిందని, దానిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాగా తనతో పాటు మరో ఇద్దరు ఉన్నారని, అయితే అది నిజమో కాదో విచారణ చేపట్టామని, ఒకవేళ ఎవరైనా ఉచ్చులు వేసి ఉంటే వారి పైన కూడా కేసు నమోదే చేస్తామనది తెలిపారు. పడిగ అంజి పై కేసు నమోదు చేయన్నుట్టు తెలిపారు. వివరాలు వెల్లడించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అడవులు, అటవీ సంపద, అడవి జంతువుల సంరక్షణ అందరి బాధ్యత అని, అడవులలో ఎవరైనా కరెంటు గాని ఉచ్చులతో గాని అడవి జంతువులను వేటాడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో చీమలపాడు సెక్షన్ ఆఫీసర్ వీరభద్రం, చీమలపాడు బీట్ ఆఫీసర్ మస్తాన్, రేలకాయలపల్లి బీట్ ఆఫీసర్ శ్రీకాంత్ ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ లీకేజ్ పైపులైను మరమ్మత్తులు




*కారేపల్లి,మార్చి 20, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో గల అంబేద్కర్ విగ్రహం సీసీ రోడ్డు వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తులు బుధవారం మిషన్ భగీరథ ఏ ఈ నరేందర్ పంచాయతీ కార్యదర్శి ఏకలక్ష్మి పర్యవేక్షణలో చేపట్టారు లీక్ అవుతున్న భగీరథ నీరు శీర్షికతో వార్త లో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు మరమ్మతులు చర్యలు చేపట్టారు సీసీ రహదారి కింద పైప్ లైన్ ఉండటంతో డ్రిల్లింగ్ చేపట్టి లీకేజీ పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పైప్ లైన్ కు సంబంధించి ఎక్కడ లీకేజీలు ఉన్నాయో వాటిని పూర్తిగా మరమ్మతులు చేపడతామని తెలిపారు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేరసవిలో నిరంతరాయంగా మిషన్ భగీరథ నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## సూరంపల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

*కొణిజర్ల,మార్చి 20,ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కొణిజర్లకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఏఐసిసి ఎల్ఎండి కన్వీనర్ సూరంపల్లి రామారావు ఇటీవలే ఓ గుర్తుతెలియని వ్యక్తిచే కత్తిపోటుకు గురై హైదరాబాద్ ఏషియన్



ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో వైద్యశాలలో చికిత్స పొందుతున్న సూరంపల్లిని స్థానిక వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ బుధవారం పరామర్శించి ఆరోగ్యపరిస్థితి, వైద్యులు అందిస్తున్న వైద్యసేవలను అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు, యాజమాన్యంతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోల్కోవాలని మెరుగైన వైద్యచికిత్స అందించాలని కోరారు.




# కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రవికుమార్ కుటుంబానికి బియ్యం వితరణ



*కారేపల్లి,మార్చి 20, ప్రభాతవార్త :*

మండలం పోలంపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ ధారవత్ భద్రు నాయక్ బంధువు తేజావాత్ రవికుమార్ (35) వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మృతి చెందారు. స్వర్గీయ రవికుమార్ కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని, వారి దశదిన కర్మకు బుధవారం తొడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, జర్నలిస్టు బోడ అశోక్ లు 50 కేజీల బియ్యం వితరణ గా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ధారవత్ బద్యా నాయక్, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, నాయకులు రాందాస్, మోహన్ సింగ్, అజ్మీర సంపత్ నాయక్, వినాయక్, యువజన నాయకులు బాణోత్ కోటి, గుగుతోత్ హారు, భూక్య రాంకిషోర్ నాయక్, మినా, వీరన్న, లాల్ సింగ్, దళ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో వస్తున్న అవిశ్వాసం పుకార్లే

### - సొసైటీ చైర్మన్ దుగ్గినేని

*కారేపల్లి, మార్చి 20,, ప్రభాతవార్త :*



కారేపల్లి మండలం కారేపల్లిలోని విశాల పరపతి సహకార సంఘం సొసైటీ చైర్యన్ దుగ్గినేని శ్రీనివాసరావుపై అవిశ్వాస తీర్మానం అని కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం కేవలం పుకారు మాత్రమేనని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. సొసైటీ చైర్మన్ పై అవిశ్వాసం అంటూ పుకార్లు షికార్లు కొడుతుండడంతో చైర్యన్ దుగ్గినేని శ్రీనివాసరావు స్పందించి ,కారేపల్లి మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ 13 మంది సొసైటీ డైరెక్టర్లలో ఓ ఇద్దరు డైరెక్టర్లు మాత్రమే అవిశ్వాస తీర్మానం అని పుకార్లు పుట్టించడం సరైంది కాదన్నారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉండి సొసైటీలో సేవలందిస్తున్న తనపై కొంతమంది కావాలని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని 11 మంది డైరెక్టర్లలో ఎవరూ అవిశ్వాస తీర్మానానాకి అనుకూలంగా లేరన్నారు. పుకార్లు పుట్టించిన వారికి గుణపాఠం తప్పదన్నారు. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అనుచరుడిగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉన్న తనకు పార్టీ అండగా ఉందని, మండలంలో ఎవరు కూడా ఇలాంటి చెడు ప్రచారాలు నమ్మవద్దని చైర్మన్ దుగ్గినేని పేర్కొన్నారు.

## చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

*ఆత్మకూర్(ఎస్),20మార్చి,ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మల పెనుపాడు గ్రామానికి చెందిన యర్రగాని వెంకన్న అనే గీత కార్మికుడు శనివారం తాటి చెట్టుపైనుండి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో తీవ్రగాయాలు అయ్యాయి. హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కాగా బుధవారం గ్రామంలో మృతుడు వెంకన్న మృతదేహాన్ని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు సందర్శించి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వృత్తిపై ఆధారపడి జీవించే గీత కార్మికుడైన వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నివాళులర్పించినవారిలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, అబ్బగాని భిక్షం, తండ రమేష్, నోముల వెంకన్న, కాట్ల వెంకన్న, మామిడి లింగయ్య, యర్రగాని నారాయణ, ఉయ్యాల మల్బారు, యర్రగాని శ్రీను, పాండయ్య, యర్రగాని ఉపేందర్, లింగయ్య, సురభి సైదులు, ఎరుకల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

## పివోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.శిరోమణి



*సత్తుపల్లి, మార్చి 20,ప్రభాతవార్త:* కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న మతోన్మాధ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి సీహెచ్. శిరోమణి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక నీలం రామచంద్రయ్య భవన్‌లో ఆ పార్టీ మండల అధ్యక్షురాలు తాటి దేవి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మతోన్మాధాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని ఈ విధానాలపై ప్రజానీకం ప్రశ్నించకుండా అయోధ్యలో రామాలయం పేరిట రామరాజ్యం అంటూ హిందువులను రెచ్చగొడుతూ ప్రజలను మభ్య పెడుతూ ప్రశ్నించే గొంతును రెచ్చగొడుతున్నారని అన్నారు. ఆరోపించారు. మహిళా రచయితలపై, ప్రజా స్వామ్య వాదులపై, సామాజిక కార్యకర్తలకు ఆర్ఎస్ఎస్ సంఘ పరివార శక్తులు అనుచరగణం ట్రోలింగ్ చేస్తున్నారని ఆమె అన్నారు. గత ఏడాది రైతులు చేసిన ఉద్యమానికి తలొగ్గిన మోడీ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తానని మాటా తప్పాడని దీనికి రైతాంగం మలిదశ ఉద్యమానికి సిద్దమైందని అన్నారు. మోడీ మొండి వైఖరితో దేశానికి అన్నం పెట్టే రైతన్నపై లాఠీ తుటాలు ఉపయోగిస్తున్నారని అన్నారు. అనంతరం ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోకినపల్లి లలిత మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మణిపూర్‌లో రెండు జాతుల మధ్య చిచ్చు రాజేసి మహిళలను వివస్త్రులను చేసి ఊరేగించారని, అమానుషంగా అవమాననీయంగా మహిళలపై జరుగుతున్న దాడులను మరియు అత్యాచారాలను చూసి లోకమంతా అన్యాయమని కోడై కూస్తే గానీ మణిపూర్ ఘటనపై అక్కడున్న ముఖ్యమంత్రి మన ప్రధామంత్రి మోడీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని వారు అన్నారు. కర్ణాటకలో హిజాబ్ ధరించిన వారిపై ఆంక్షలు విధించి ముస్లీం అమ్మాయిలను చదువుకోకుండా ఆటకం కలిగించారని విమర్శించారు. సనాతన ధర్మం పేరిట ఆనాడు స్త్రీల పాలిట శాపంగా మారిన దురాచారాలు, రాజారమ్మోహన్‌రాయ్, గురజాడ అప్పారావు వంటి సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా రూపుమాపబడ్డాయని, మరలా వీటిని పునరావృతం చేసే ఆలోచన తప్ప మరొకటి కాదని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు, స్త్రీ పురుష సమానత్వం కోసం పోరాడలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి జె.పరిమళ, మండల కార్యదర్శి వెంకట నర్సమ్మ, మండల నాయకులు కోటమ్మ, దుర్గ, అలివేలు, వెంకటమమ, భద్రమ్మ, చెల్లమ్మ, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ వర్సెస్ ముస్లీంలు

## అర్బన్ పార్కు వద్ద ఉద్రిక్త పరిస్థితులు
## పరిష్కారం కాని ఖబరస్తాన్ స్థల వివాదం
### తలలు పట్టుకుంటున్న అటవీశాఖ అధికారులు



*సత్తుపల్లి, మార్చి 20,ప్రభాతవార్త:* సత్తుపల్లి పట్టణ నడి ఒడ్డున అర్బన్ పార్కు వద్ద ముస్లీంలు ఏర్పాటు చేసుకున్న జెండా దిమ్మె (ఖబరస్థాన్) వద్ద ముస్లీంలు చనిపోయిన సమయంలో వారి ఖననం చేసేటప్పుడు అటవీశాఖ అధికారులకు, ముస్లీంలకు మధ్య

వాదోపవాదనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా రెండు రోజుల క్రితం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తి మృతి చెందడంతో ముస్లీంలు అర్బన్ పార్కు వద్ద గల జెండా దిమ్మె (ఖబరస్థాన్) ఖననం చేయడానికి వెళ్లిన ముస్లీంలకు, అటవీశాఖ సిబ్బందికి మధ్య తీవ్ర స్థాయిలో వాదోపవాదనలు చోటు



చేసుకున్నాయి. ఒక దశలో ముస్లీంలకు, అటవీశాఖ అధికారులకు మధ్య మాటల యుద్ధం పెరిగి ఒకిరినొకరు నెట్టుకునే స్థాయిలోకి రావడంతో ఆ ప్రాంతం మొత్తం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సమస్య వీరి మధ్య ఇప్పటిది కాదు. గత కొంత కాలం నుండి జరుగుతూనే ఉంది. కానీ దీనిని గత పాలకులు కానీ అధికారులు కానీ ఎటూ తేల్చకుండా అలాగే ఉంచడం వల్ల సమస్యగానే మిగిలి పోయింది. తద్వారా ముస్లీంలకు, అటవీశాఖ అధికారులకు మధ్య ఎవరైనా ముస్లీంలు మృతి చెందినప్పుడు ఈ వివాదం ప్రతి సారి తెరపైకి వస్తుంది. ముస్లీంలు ఈ ఖబరస్థాన్ స్థలం మాది అంటూ వాదిస్తుండగా, అటవీశాఖ అధికారులు మాత్రం ఇది ఫారెస్టు భూమి అంటున్నారు. దీనిని పరిష్కరించే నాధుడు లేకపోయే సరికి అటవీశాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. సత్తుపల్లి నుండి వేంసూరు వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే దాదాపు 40 ఏళ్ల క్రితం నుండి ముస్లీంలు జెండా దిమ్మె వద్ద (ఖబరస్థాన్)గా ఏర్పాటు చేసుకొని చనిపోయిన వారిని ఇక్కడ ఖననం చేసుకుంటున్నామని ముస్లీంలు వాదిస్తున్నారు. గతంలో కూడా కొన్ని సార్లు అటవీశాఖ అధికారులు అడ్డుతగిలితే తాము ఆనాడు నాటి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దృష్టికి తీసుకెళ్లగా స్వయంగా ఆయన పరిశీలించి ప్రస్తుత కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ముస్లీంలు అంటున్నారు. మేము ఖబరస్థాన్‌కు వాడుకునే రెండు ఎకరాలకు చుట్టూ ప్రహరీగోడ కట్టిస్తామని నాటి ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందని, ఈలోగా ఎన్నికలు రావడం వల్ల జాప్యం జరిగిందని ముస్లీంలు పేర్కొంటున్నారు. పట్టణ ప్రజలకు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరంగా ఉండేందుకు ఏర్పాటు చేసిన ఈ అర్బన్ పార్కులో చనిపోయిన వారిని ఖననం చేయడం వల్ల ఈ పార్కులోకి రావడానికి ప్రజలు భయపడతారని, పార్కులోకి ఎవరూ రారని, పైగా ఈ స్థలం పూర్తిగా రిజర్వ్ ఫారెస్టులోదని, దీనిని ఏ విధంగా అక్రమించుకుంటారని, అటవీశాఖ అధికారులు అంటున్నారు. పట్టణంలోని శ్రీ కృష్ణ దేవాలయం సమీపంలో దాదాపు మూడు ఎకరాల స్థలం ముస్లీంల ఖబరస్థాన్ కింద ఉండగా, మరలా వారు ఫారెస్టు భూమి జోలికి రావడం పద్దతి కాదని అటవీశాఖ అధికారులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ వివాదస్పద భూమి అటవీ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌లు జోక్యం చేసుకొని సకాలంలో సమస్య పరిష్కరించకోతే భవిష్యత్‌లో ఈ వివాదం ఎటువైపు దారి తీస్తుందోనని ప్రజా స్వామ్య వాదులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

రేంజర్ వివరణ – : అర్బన్ పార్కు స్థలంలో వ్యక్తిని ఖననం చేసిన సంఘటనలో ఐదుగురి వ్యక్తులపై పీవోఆర్ కేసులు నమోదు చేయడం జరిగిందని సత్తుపల్లి రేంజర్ స్నేహలత తెలిపారు. ఈ వివాధాన్ని జిల్లా అటవీశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఎన్నికల కోడ్ ఉన్న దృష్ట్యా ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని రేంజర్ స్నేహలత అన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## రాయలకు శుభాకాంక్షలు తెలిపిన శీలం బ్రహ్మారెడ్డి



*కల్లూరు, మార్చి 20, ప్రభాతవార్త*

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా నియమితులైన రాయల నాగేశ్వరరావుని బుధవారం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పార్టీ కార్యాలయం లో రాయ లను కలుసుకున్న బ్రహ్మారెడ్డి శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటుపై అవగాహనా కార్యక్రమం



*కల్లూరు, మార్చి 20, ప్రభాతవార్త*

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి చింతల అన్వేష్, అకౌంట్స్ ప్రోగ్రాం అధికారి కమర్తపు భానుచందర్ ఆదేశాల మేరకు కోవెలా శ్రీ వెల్ఫేర్ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కాసిన కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభా డిగ్రీ కళాశాల విద్యా సంస్థల అధినేత లక్కినేని ప్రసాద్ ఆధ్వర్యంలో ఓటుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. ప్రసాద్, కల్లూరు తహశీల్దార్ పులి సాంబశివుడు, కల్లూరు డిటి బాబ్జి ప్రసాద్, కోవెలాశ్రీ ప్రెసిడెంట్ కాశిన కిషోర్ కుమార్, కల్లూరు పిఈటి పి. వీర రాఘవయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటరు నమోదుకు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఫోన్‌లో యాప్ ద్వారా ఓటర్ గైడ్ సెర్చ్ యువర్ నేమ్, ఇన్ ది ఓటర్ లీస్ట్, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో ఫారం 6బి, ఫారం 8, ఫారం 7 గురించి వివరించి ఆన్‌లైన్ ద్వారానే మీ ఓటు అప్లై చేసుకోవచ్చని తెలిపారు. ప్రతిభా డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు 150 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఓటు ప్రతిజ్ఞ చేసి, ఓటు అవెర్నెస్ పోస్టర్‌ను ప్రారంభించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి సహకరించిన కోవెలశ్రీ యూత్ క్లబ్‌కు, పి. వీరరాఘవయ్య, త్రివేణిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రేపు ఉచిత కంటి ఆపరేషన్ వైద్య శిబిరం

*పెనుబల్లి రూరల్, మార్చి 20, ప్రభాతవార్త*

వీయం. బంజర్‌లో గల శ్రీ రాజసాయి మందిరం ఆధ్వర్యంలో ఖమ్మం మమత మెడికల్ కాలేజి అండ్ సూపర్ స్పెషాలిటీ సహకారంతో ఈ నెల 22వ తేదీ శుక్రవారం ఇక్కడ పల్లపోతుల సావిత్రి – రామకృష్ణా రావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఉచిత కంటి ఆపరేషన్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ రాజసాయి మందిర చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు జెన్నారెడ్డి విజయ నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని రకాల కంటి పరీక్షలు జరిపి, మందులు ఉచి తంగా ఇచ్చి, అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు, మందులు ఇస్తున్నట్లు తెలిపారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి బస్సులో ఖమ్మం తీసుకుని వెళ్ళి ఆపరేషన్ అనంతరం తిరిగి వియం. బంజర్‌లో దింపుతారని తెలిపారు. ఆపరేషన్‌కు చేయించుకొనదలచిన వారు వెంట వారి ఆధార్ కార్డు, 1 జత బట్టలు, ప్లేటు, గ్లాసు వెంట తెచ్చుకోవాలని, అలాగే గవర్నమెంట్ హాస్పటల్ నందు కరోనా ర్యాపిట్ టెస్ట్ రిపోర్టు తీసుకురావాలని, బిపి, షుగర్ ఉన్నవారు 2, 3 రోజులు ఖమ్మం మమత హాస్పటల్‌లో ఉండేలా ఒక మనిషిని తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని, శుక్లాల ఆపరేషన్ చేసి, లెన్స్ అమర్చి మందులు కూడా ఉచితంగా ఇవ్వబడుతాయని కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9866710909, 9963665762 నెంబర్లను సంప్రదించాలని జెన్నారెడ్డి విజయ నర్సింహారెడ్డి తెలిపారు.

# ఎర్రచందనం చెట్లు పెంచమన్నారు...నరికే హక్కు లేదన్నారు

## -చెట్ల తొలగింపు భాద్యతను ప్రభుత్వమే చేపట్టాలి -తగిన పరిహారం చెల్లించాలి -జిల్లా కలక్టర్ తగిన చర్యలు తీసుకోవాలి -చెన్నారం గ్రామస్తుల విన్నపం







*నేలకొండపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:*

చెన్నారం గ్రామంలో దాదాపు 200 దాకా ఎర్రచందనం చెట్లు విస్తారంగా ఏపుగా పెరిగి ఉన్నాయి. ఈ చెట్లను పెంచమని అటవీశాఖ అధికారులు అయితే చెప్పారు, కాని, వాటిని నరికే విషయంలో చెట్ల పెంపకందారులకు ఎటువంటి హక్కు లేకుండా పోయింది. ఎర్రచందనం చెట్లను నరకటం చట్ట విరుద్ధం. ఈ చెట్లను నరికితే నేరంగా పరిగణిస్తామని ఫారెస్ట్ అధికారుల హుకుం. ఇది చెన్నారం గ్రామంలో నెలకొన్నతంతు. గత 1987లో చెన్నారం గ్రామంలో ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన నర్సరీ ద్వారా ఎర్రచందనం మొక్కలు చెన్నారం గ్రామంలో పెంచేందుకు గ్రామస్థులు అందరికీ పంపిణీ చేసారు. దాంతో ఆఎర్రచందనం చెట్లను ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలోను, పెరట్లోను నాటారు. ఒక్కో ఇంటి ఆవరణలో దాదాపు అయిదు నుంచి అదనంగానే ఎర్రచందనం చెట్లు నాటారు. దాదాపు 37 ఏళ్ళు ఆచెట్లను అపురూపంగా పెంచారు. అయితే, ప్రస్తుతం ఆఎర్రచందనం చెట్లు ఏపుగా, లావుగా బలంగా పొడవుగా పెరిగిపోయాయి. ఒక్కో చెట్టు దాదాపు అరటన్ను, ముప్పావు టన్ను నుంచి ఒక టన్ను వరకు బలంగా పెరిగాయి. ప్రస్తుతం ఈ మొత్తం ఎర్రచందనం చెట్ల విలువ దాదాపు పది కోట్ల విలువ ఉంటుంది. ఇంతటి విలువైన ఎర్రచదనం చెట్లు చెన్నారం గ్రామంలో ఉండటంతో ఎర్రచందనం స్మగ్లర్ల 'కన్ను' గ్రామంలోని ఎర్రచందనం చెట్ల పై పడింది. గత కొంత కాలం క్రితం చెన్నారం గ్రామంలో కొందరు స్మగ్లర్లు ఎర్రచందనం చెట్లు అక్రమంగా నరికి తరలించేందుకు సిద్దం చేయగా ఫారెస్ట్ అధికారులు, స్దానిక పోలీసు సిబ్బంది పట్టుకున్న విషయం విధితమే. ఈ ఎర్రచందనం చెట్ల కోసం అక్రమ రవాణాదారుల సంచారం ఎక్కువైంది. ఈ ఎర్రచందనం చెట్లను ఏవిధంగా నైనా సొంతం చేసుకుని కోట్ల రూపాయలు జేబులు నింపుకోవాలని సదరు ఎర్రచందనం స్మగ్లర్లు జోరుగా ప్రయత్నిస్తున్నారు. అయితే, ఈ ఎర్రచందనం చెట్ల మార్కెట్ ధర, విలువ భాగానే ఉంది. కానీ ఈ చెట్లను నరికితే ఫారెస్ట్ అధికారులు నేరంగా పరిగణిస్తున్నారు. ఈ ఎర్రచందనం చెట్ల విషయమై గ్రామస్తులకు అటవీశాఖ చట్టాల పట్ల

ఎటువంటి అవగాహన లేకపోవటంతో కొందరు స్మగ్లర్లకు ఆటవిడుపుగా మారింది. ప్రస్తుతం గ్రామంలో బాగా పెరిగిన ఈ బలమైన చెట్లు పెనుగాలులు వీచినప్పుడు తమ ఇళ్ళ పై ఏవిధంగా కూలి నష్టపరుస్తాయోనని సదరు చెట్ల పెంపకందారులు తీవ్ర ఆంధోళనలు చెందుతున్నారు. ఈ ఎర్రచందనం చెట్ల పెంపకందారులకు ప్రభుత్వమే పరిహారంగా కొంత నగదు చెల్లించి సదరు ఎర్రచందనం చెట్ల కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని గ్రామస్తులు, ఎర్రచందనం చెట్ల పెంపకందారులు కోరుతున్నారు. లేదా, ఈ చెట్లను తొలగించుకునేందుకు ఫారెస్ట్‌శాఖ ద్వారా 'ప్రత్యేక' అనుమతిని ఇప్పించాలని ప్రభుత్వాన్ని వారు కోరుతున్నారు. గతంలో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చెన్నారం గ్రామంలో జరిగిన 'పోలీస్ రూరల్‌డే' సభలో ఎర్రచందనం చెట్ల తొలగింపుకు ప్రభుత్వ అనుమతిని ఇప్పించాలని పోలీసు ఉన్నతాధికారులను గ్రామస్దులు అభ్యర్దించటం గమనార్హం.

### -చెట్లు పెంచమన్నారు...నరికే హక్కు లేదన్నారు...

-మాజీ ఎంపిపి రచ్చా నర్సింహారావు వెల్లడి

చెన్నారం గామంలో ఎర్రచందనం చెట్లను అటవీశాఖ అధికారులే పెంచమన్నారు, ఇప్పడు వాటిని నరికే హక్కు లేదంటున్నారిని చెన్నారం గ్రామ మాజీ ఎంపిటిసి మెంబర్, నేలకొండపల్లి మాజీ ఎంపిపి రచ్చా నర్సింహారావు వెల్లడించారు. గ్రామంలో ఉన్న ఎర్రచందనం చెట్లను ప్రభుత్వమే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ద్వారా చెట్ల పెంపకందారుల నుంచి కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు. ఎ ర్రచందనం చెట్లపెంపకం చేపట్టమని గ్రామస్తులను కోరిన ఫారెస్ట్ అధికారులే వాటి తొలగింపు విషయంలో తగిన పరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

### -ఎటువంటి నిభందనలు లేకుండా పర్మీషన్ ఇవ్వాలి

### -చెన్నారం పిఏసిఎస్ అధ్యక్షుడు వందనపు నాగేశ్వరరావు వెల్లడి

అటవీశాఖ అధికారుల ప్రోత్సాహంతో చెన్నారం గ్రామంలో పెంచిన ఎర్రచెందనం చెట్ల తొలగింపుకు ఎటువంటి నిభందనలు లేకుండా అధికారులు పర్మీషన్ ఇవ్వాలని చెన్నారం పిఏసిఎస్ అధ్యక్షుడు వందనపు నాగేశ్వరరావు కోరారు. బాగా పెరిగిన ఈ ఎర్రచందనం చెట్లు పెనుగాలులకు ఎప్పుడు కూలీ ఇళ్ళ మీద పడి నష్టం చేస్తాయేమోనని సదరు చెట్ల పెంపకందారులు ఆంధోళన చెందుతున్నారని ఆయన చెప్పారు. ఇళ్ళ ఆవరణలో బాగా పెరిగిన ఎర్రచెందనం చెట్ల వలన గ్రామస్తులు తమ ఇళ్ళ ఆవరణలో కొత్త నిర్మాణాలు చేపట్టాలన్నా ఈ ఎర్రచందనం చెట్లు అడ్డంకిగా ఉన్నాయని, వాటిని తొలగింపుకు జిల్లా కలక్టర్ ప్రత్యేక అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు.

# మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా దోసపాటి, రేగూరి

*నేలకొండపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా దోసపాటి చంద్రశేఖర్, స్దానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా రేగూరి హనుమంతరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. బుధవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుల ఎన్నికలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వనమా వేణుగోపాల్ (సూరి) ఆధేశాల మేరకు ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల ఆఫీసర్‌లుగా ఖమ్మంకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి, గుమ్మడవెల్లి శ్రీనివాస్, వెచ్చా రామకృష్ణ వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, రేగూరి హనుమంతరావులను ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ

కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు గెల్లా



జగన్‌మోహన్‌రావు, కొత్త రమేష్, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడినారాయణరావు, కొప్పు కృష్ణమూర్తి, మాటూరి సుబ్రమణ్యం, యెందూరి బ్రహ్మం, యర్ర నాగేశ్వరరావు, కొత్త వేణుబాబు, దోసపాటి అచ్యుతరామయ్య, దోసపాటి వెంకటేశ్వరరావు, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, రాయపూడి శ్రీనివాసరావు, అయ్యప్పశ్రీను, బోనగిరి యుగంధర్, యర్ర అప్పారావు, భవనాసి మోహన్‌రావు, జివిరమణగుప్తా తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# పాలేరు నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



*ఖమ్మం రూరల్, మార్చి 20, ప్రభాతవార్త*

ఖమ్మం రూరల్ నాయుడుపేట యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మఖ్యఅతిధిగా బుధవారం హాజరై ప్రారంభించారు. నాయుడుపేట మైదానంలో జరుగుతున్న ఈ పోటీలను నాయుడుపేట యూత్ బాధ్యులు జి.సాయి, ఏసు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హాయంలో గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభ వెలికి తీయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇందుకోసం మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ద పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి నాయక్, కల్లెం వెంకటరెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, ఆజ్మీరా అశోక్‌నాయక్, ఆజ్మీరా కిశోర్ నాయక్, ఏనుగు వెంకటరెడ్డి, తిప్పిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మద్దివీరారెడ్డి, ముత్యం కృష్ణారావు, తోట వీరభద్రం, గునిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ

*ఖమ్మం రూరల్, మార్చి 20, ప్రభాతవార్త*

ఖమ్మం రూరల్ మండలంలో పెద్దతండా, మద్దులపల్లి అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ విపి.గౌతమ్ బుధవారం తనిఖీ చేశారు. కేంద్రాల్లో పిల్లలు ఎంతమంది ఉన్నారు, మోనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో స్టోర్స్‌ను తనిఖీ చేసి సామాగ్రి నిలువలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం నుంచి ఇస్తున్న






గుడ్ల నాణ్యతను పరిశీలించారు. గుడ్ల బరువును తూకం వేయించారు. అగ్రిమెంట్ ప్రకారం గుడ్ల బరువు ఉండేలా చూడాలన్నారు. అనంతరం పొన్నెకల్ వద్ద పురోగతిలో ఉన్న ఖమ్మం–సూర్యాపేట హైవేరోడ్డు పనులను కలెక్టర్ పరిశీలించారు.

రోడ్డు విస్తరణలో విద్యుత్ స్థంభాల పనులు పూర్తయినట్లు ఒకవైపు రోడ్డు పనులు కొనసాగుతున్నట్టు నెలాఖరుకు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని రేడియం స్టిక్కర్ల ప్రదర్శించాలని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, ఎస్డీసి ఎం.రాజేశ్వరి, పిఆర్ ఎస్ఇ చంద్రమౌళి, నేషనల్ హైవే ఇఇ యుగంధర్‌రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 20 - ప్రభాతవార్త:**
తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ సెక్రటరీలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో తాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్షించారు. జలాశయాల్లో నీటి లభ్యత తగ్గుతున్నందున రాబోయే రోజుల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముందుముందుప ప్రాంతాల్లో ఎంత మేర నీటి లభ్యత ఉంటుందో ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ చేయాల న్నారు. బోర్ల మరమ్మతులు ఫ్లషింగ్‌లు చేయాల ని, ప్రైవేట్ బావులు, నీటి వనరులు లీజుకు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో విద్యాచందన, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, ఇంచార్జి డీపీవో సుధీర్‌కుమార్, అన్ని మండలాల మిషన్ భగీరథ డీఈలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రలోభాలను నియంత్రించడానికి పటిష్ట చర్యలు




**డిజిటల్ లావాదేవీల రోజువారి నివేదికలు ఇవ్వాలి**

**పెట్రోల్ పంప్, గోల్డ్ జ్యూవెల్లరీ యజమానులు రోజువారి వివరాలు ఇవ్వాలి**

**సమీక్ష సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, మార్చి20, ప్రభాతవార్త:**
జిల్లాలో స్వేచ్చ,న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు తమ వంతు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు.బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, ఎక్సైజ్,వ్యయ నియంత్రణ కమిటీతో ఎన్నికల సందర్భంగా డబ్బు,మద్యం,ప్రలోబాల జప్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోబాలను నియంత్రించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.బ్యాంకర్లు పెద్దమొత్తంలో లావాదేవిలు, బల్క్ లావాదేవిలు, ఒకటి కంటే ఎక్కువ సంఖ్యలో డిజిటల్ లావదేవిల రోజువారి నివేదిక సమర్పించాలన్నారు.డబ్బు రవాణా విషయమై అన్ని బ్యాంకుల బ్రాంచీలు క్యూఆర్‌కోడ్ జనరేట్ చేసుకోవాలని ఆయన అన్నారు.ఎఫ్ఎస్టీ,ఎస్ఎస్టిలలో సీజ్ అయిన వాటికి వెంటనే ఎఫ్ఐఆర్ అయ్యేలా చూడాలన్నారు. బ్యాంకుల్లో పొలిటికల్ మెసెజ్‌లు, రాజకీయ నాయకుల ఫోటోలు ఉంటే వెంటనే తొలగించాలన్నారు. పెట్రోల్‌పంప్, గోల్డ్ జ్యూయలరీ యజమానులు రోజువారి నగదు లావాదేవిలు, ఎంత నగదు,ఎవరి ద్వారా వెళుతుందో వివరాలు ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో రూ.1,69,904 విలువ చేసే మద్యం సీజ్ చేసినట్లు, 21బెల్ట్‌షాపులను సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా సహకార అధికారి మురళీధర్‌రావు, అదనపు డిసిపి ప్రసాద్‌రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్‌రెడ్డి, సిపిఓ శ్రీనివాస్, ఎల్డిఎం శ్రీనివాసరెడ్డి, బ్యాంకర్లు, ఐటి అధికారులు,జిఎస్టి అధికారులు, పెట్రోల్‌పంప్ యజమానులు పాల్గొన్నారు.



# కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

**- పోలీస్ కమిషనర్ సునీల్‌దత్**



**క్రైం ఖమ్మం, మార్చి20, ప్రభాతవార్త:-**
పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోమే ఫ్లాగ్‌మార్చ్ పోలీసు కవాతు నిర్వహిస్తున్నామని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ తెలిపారు.పోలీస్ కమీషనరేట్ పరిధిలో సెంట్రల్ పోలీస్ ఫోర్స్ పారామిలటరీల బలగాలు, స్థానిక పోలీసు సిబ్బంది కలిసి ఫ్లాగ్‌మార్చ్ పోలీసు కవాతును సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు భంగం కలగకుండా పార్లమెంటు ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు.అందులో భాగంగానే సెంట్రల్ పోలీస్ ఫోర్స్, స్థానిక పోలీసు సిబ్బంది కలిసి ఫ్లాగ్‌మార్చ్ పోలీసు కవాతును నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ప్రలోబాలకు లోను కాకుండా నచ్చిన వ్యక్తికి,ఓటువేసే ప్రశాంతమైన వాతవరణాన్ని కల్పించేందుకు జిల్లా అధికార యంత్రాంగం పటిష్టమైన వాతవరణాన్ని కల్పించేందుకు జిల్లా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.పోలీస్ స్టేషన్ వారిగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం ప్రశాంత వాతవరణాన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేస్తామని తెలిపారు.అక్రమ మద్యం,నగదు,కానుకల రవాణాను చెక్‌పెట్టేందుకు జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టుల ద్వారా నియంత్రించే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.లైసెన్స్ ఆయుధాలు డిపాజిట్ చేసేలా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలంతా నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఖమ్మం నగరం తో పాటు వైరా, సత్తుపలి, మధిర, ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో వివిధ ప్రాంతా లలోని సెంట్రల్ పోలీస్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నూతన పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు, బ్లూకోల్ట్ బృందాలు, బాధ్యతయుతమైన విధులు నిర్వరిస్తున్నారని పేర్కొన్నారు.



# కన్నులపండుగగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ**

**కొత్తగూడెం క్రైం, మార్చి 20 - ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యుడైన చర్ల మండలం ఎర్రంపాడు గ్రామానికి చెందిన మడివి బుద్ర అలియాస్ కృష్ణ జిల్లా పోలీసులు, 141 బెటాలియన్, సీఆర్‌పీఎఫ్ అధికారుల సమక్షంలో లొంగిపోవడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు బుధవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. మడవి బుద్ర అలియాస్ కృష్ణ 2010వ సంవత్సంలో చర్ల - శబరి ఏరియా కమిటీలో చేరి 2015వ సంవత్సరానికి వరకు దళ సభ్యునిగా పనిచేశాడు. 2015వ సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యునిలా ప్రమోషన్ పొంది తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ ప్రెస్ టీం బాధ్యతలను నిర్వహించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులైన హరిభూషణ్, బండి ప్రకాష్, దామోదర్ లాంటి అగ్రనాయకుల దగనగర పనిచేస్తూ మావోయిస్టు పార్టీకి సంబంధించినర విప్లవ సాహిత్యాన్ని, ప్రెస్‌నోట్లను, కరపత్రాలను తయారు చేస్తుండేవారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు చేపట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం పోలీసులు, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది నిర్వహించిన అవగాహన కార్యక్రమాలను ఆకర్షితుడై స్వచ్ఛందంగా జిల్లా పోలీస్ అధికారులు ఎదుట లొంగిపోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం తరపున ఇతనిపై రూ.4 లక్షల రివార్డు ఉంది. ఈ సందర్భంగా ఆయనకు రివార్డును అందించారు. గత కొంత కాలంగా నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ ఆదివాసి ప్రజల్లో ఆదరణ నమ్మకం కోల్పోయి ఛత్తీస్‌గఢ్ ప్రాంతానికి మాత్రమే పరిమితమైందని అన్నారు.